
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 4 అక్టోబర్ 2025 16 పేజీలు





# జిత్తులమారి ఎత్తులు..!

- పేట సొసైటీ అక్రమాలపై విచారణ మొదలు
- ఎంక్వయిరీ సజావుగా సాగుతుందోలేదో
- వ్యవస్థని గుప్పిట్లో పెట్టుకున్నవారిదే పైచేయి అవుతుందా
- రెండు నెల్లకు పైగా సాగనున్న అధ్యయనం
- గడచిన ఐదేళ్ళకాలపు లావాదేవీలన్నీ తవ్వితీస్తారట
- తనకో సీటు ఏర్పాటు చేయాలన్న విచారణాధికారి
- మానేపల్లికి నోటీస్ జారీ
- రిజిస్టర్డ్‌పోస్ట్ ఎందుకు చేసినట్లు
- తవ్వేకొద్దీ అవినీతి ఊట ఊరుతుందా
- వ్యవసాయ కళాశాల సమాచారం బయటికొచ్చిందా లేదా ఎప్పటికప్పుడు ప్రభాతవార్త అందిస్తుంది

2లో

అశ్వారావుపేట ప్రభాతవార్త వందలాది రైతుల మనుగడకు ఊపిరిలూది., వారిని ఆర్థికంగా నిలబెట్టి., తనకంటూ ఓ ప్రతిష్ఠని మూటగట్టుకున్న అశ్వారావుపేట సహకార పరపతి సంఘం నిలువునా నీరుగారిపోయింది. లక్షలాది రూపాయల సొసైటీ సొమ్ముకి జమాఖర్చులు లేక, అసలేం జరిగిందో ఆడిటర్లకే అర్థంకాక అప్రదిష్ఠ మూటగట్టుకుంది. పాపం పండి ఇన్నేళ్ళకు ఇందులో సాగిన అరాచకాలు, అక్రమాలకు చరమగీతం పాడే శుభఘడియలు దగ్గర పడినట్లే అనిపిస్తున్నాయి.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎవి రాజశేఖర్‌ని విచారణాధికారిగా నియమించారు. తెలంగాణా సహకార చట్టం 1964 లోని సెక్షన్ 51 ప్రకారం ఎంక్వయిరీ నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. ఆర్డర్ జారీ అయింది. ఆ ఆర్డర్‌లో అధికారులు పొందుపరచిన అంశాలు ఆసక్తికరంగా ఉన్నాయి. అవేమిటంటే..,అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘ సీఈఓ యొక్క అవినీతి, ఇతరుల హక్కులు లేదా భావాలను పట్టించుకోకుండా అధికార అహంకారంతో (హై హ్యాండెడ్) వ్యవహరించిన అతని ప్రవర్తనపై మీద వచ్చిన ఫిర్యాదులపై ఈ విచారణ సాగుతుందని అందులో వివరించారు.



16లో

## ప్రతి ఒక్కరికి ఆదర్శం "మధుమోహన్ రెడ్డి : మంత్రి తుమ్మల



2లో


## ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి.. మంత్రి పొంగులేటి

# ఖమ్మంలో రౌడీషీటర్ల హల్చల్..!

# గ్యాంగ్ వార్

- అమాయక విద్యార్థుల భవిష్యత్తు చీకట్లో్..!
- బర్త్ డే పార్టీల పేరుతో రౌడీ షెల్టర్లు
- ఖమ్మంలో కొత్త ట్రెండ్ ఖాకీ నిశ్శబ్దం
- రౌడీ షీటర్లకు ఎవరి అండదండలు.?
- సైబర్ క్రిమినల్, జర్నలిస్ట్ ముసుగులో రౌడీ గ్యాంగ్స్‌కు సేఫ్ షెల్టర్.?
- ఖమ్మంలో రౌడీ షీటర్ల పై ఖాకీ మార్క్ చూపించడం లేదా.?

నగరంలో గందరగోళం ఇన్‌స్టా రీల్స్‌తో రౌడీయిజం



2లో

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త: ఖమ్మంలో గత కొంతకాలంగా రౌడీ షీటర్ల ఆగడాలు పెట్రేగిపోతున్నాయి.. గ్యాంగ్ వార్‌లతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ హల్ చల్ చేస్తున్నారు కొందరు రౌడీషీటర్లు. రౌడీయిజాన్ని హీరోయిజంగా ప్రదర్శిస్తూ.. అమాయక యువకులు, విద్యార్థులను తమతట్టు తిప్పుకుంటూ.. యువత భవితను నాశనం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరంలో గత కొంతకాలంగా రౌడీయిజం చాపకింద నీరులా పాకుతూ వస్తుంది. అడపాదడపా పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నా కొందరి వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. ప్రైవేట్ సెటిల్మెంట్లు దగ్గర నుండి భార్యాభర్తల పంచాయతీలు, ల్యాండ్ సెటిల్మెంట్లు, ఆర్థిక పరమైన లావాదేవీలు సెటిల్ చేస్తామంటూ కొందరు ప్రచారం నిర్వహిస్తున్నారు. సమస్య తలెత్తితే.. పోలీసుల దగ్గరికి వెళ్లాల్సిన కొందరు బాధితులు వారి సమస్యల పరిష్కారం కోసం రౌడీ షీటర్లను ఆశ్రయిస్తుంటే ఇక తమ కంటే గొప్పవారు లేరని ఊహించుకుంటున్న కొందరు రౌడీషీటర్లు అమాయకులపై ప్రతాపం చూపుతున్నారు. !!

## ఖమ్మంలో రౌడీషీటర్ల హల్చల్..!

# గ్యాంగ్ వార్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ఖమ్మంలో గత కొంతకాలంగా రౌడీ షీటర్ల ఆగడాలు పెట్రేగిపోతున్నాయి.. గ్యాంగ్ వార్ ల తో శాంతిభద్రతలకు విఘాథం కలిగిస్తూ హల్ చల్ చేస్తున్నారు కొందరు రౌడీషీటర్లు. రౌడీయిజాన్ని హీరోయిజంగా ప్రదర్శిస్తూ.. అమాయక యువకులు, విద్యార్థులను తమతట్టు తిప్పుకుంటూ.. యువత భవితను నాశనం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరంలో గత కొంతకాలం గా రౌడీయిజం చాప కింద నీరులా పాకుతూ వస్తుంది. అడపాదడపా పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నా కొందరి వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. ప్రైవేట్ సెటిల్మెంట్లు దగ్గర నుండి భార్యాభర్తల పంచాయతీలు, ల్యాండ్ సెటిల్మెంట్లు, ఆర్థిక పరమైన లావాదేవీలు సెటిల్ చేస్తామంటూ కొందరు ప్రచారం నిర్వహిస్తున్నారు. సమస్య తలెత్తితే.. పోలీసుల దగ్గరికి వెళ్లాల్సిన కొందరు బాధితులు వారి సమస్యల పరిష్కారం కోసం రౌడీ షీటర్లను ఆశ్రయిస్తుంటే ఇక తమ కంటే గొప్పవారు లేరని ఊహించుకుంటున్న కొందరు రౌడీషీటర్లు అమాయకులపై ప్రతాపం చూపుతున్నారు. !!

### బర్త్డేల పేరుతో కొత్త ట్రెండ్.!

ఇప్పుడు రౌడీ షీటర్ల బర్త్డే వేడుకల పేరుతో ఖమ్మంలో కొత్త ట్రెండ్ ప్రారంభించారు. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు( రౌడీ షీటర్లు ) ఇక్కడకు వచ్చి స్థానిక రౌడీషీటర్లు, అమాయక యువకులకు బర్త్డే పార్టీ పేరుతో మందు విందు తో జల్సాలు చేయిస్తున్నారు. ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసుకొని తల్వార్లు తిప్పుతూ.. డీజే లతో.. డాన్సులతో ఈవెంట్లు నిర్వహిస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇల్లందు, హైదరాబాద్ కు చెందిన కొందరు రౌడీషీటర్లు ఖమ్మంలో ఈ సంస్కృతికి తెర లేపినట్లు తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో బహిష్కరణకు గురైన రౌడీషీటర్లు ఖమ్మం సేవ్ షెల్టర్ గా వాడుతున్నట్లు తెలుస్తోంది. !!

### ఇంస్ట్రాల్లో వైరల్ గా మారుతున్న రౌడీ షీటర్ల రీల్స్.

ఇటీవల ఖమ్మం వేదికగా ఇన్స్టాలో రౌడీ షీటర్లు చేసిన రీల్స్ వైరల్ గా మారాయి. ఓ రౌడీ తన అనుచరులతో వేదికను ఏర్పాటు చేసుకొని అతడు ఒక చేతిలో మద్యం సీసా, మరో చేతిలో సిగరెట్ పట్టుకొని.. చుట్టూ బౌన్సర్లను ఏర్పాటు చేసుకొని తల్వార్లు తిప్పడం, అనుచిత డైలాగులు వాడుతూ ప్రదర్శనలు చేయడం వైరల్ గా మారింది. మరికొందరు రౌడీషీటర్లు పోలీస్ స్టేషన్ల ఆవరణలను వేదికగా చేసుకొని అక్కడ రీల్స్ చేయడం, మరికొందరు పోలీసులకు వార్నింగులు ఇస్తున్నట్టు ఇన్స్టాలో రీల్స్ వైరల్ గా మారాయి. ఇలాంటి వాటికి అమాయక యువకులు, విద్యార్థులు ఆకర్షింపబడటం, రౌడీయిజాన్ని హీరోయిజంగా భ్రమించడం చేస్తున్నారు. ఆదిలోనే ఇలాంటి వాటికి చెక్ పెట్టాల్సిన ఖాకీలు చూసి చూడనట్లు వదిలేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. !!

### కేసుల్లో చిక్కుకుని భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న విద్యార్థులు.

చక్కగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన అమాయక విద్యార్థులు కొందరు రౌడీ షీటర్ల చర్యలకు ఆకర్షితులై అనవసర గొడవల్లో ఇరుక్కుని కేసులు పాలవుతున్నారు. తన ఫ్రెండ్ కోసమో.. ఇంకెవరి కోసమో సంబంధంలేని చోటుకు వెళ్లి కేసుల పాలవుతున్నారు. తీరా ఉద్యోగ ప్రయత్నాల్లో వారిపై ఉన్న కేసులే వారి మెడకు చుట్టుకుని భవిష్యత్తు అంధకారంగా మార్చుకుంటున్నారు. రౌడీయిజాన్ని హీరోఇజం గా భ్రమింప చేస్తూ.. అమాయక యువకులు విద్యార్థులను ఆకర్షిస్తున్న వీరిపై పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఖమ్మంలో రౌడీ షీటర్లకు అండదండలు అందిస్తున్నది ఎవరు.?

ఖమ్మం జిల్లాలో గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న రౌడీయిజాన్ని మళ్లీ పురుగల్పి గ్యాంగ్ వార్ లను ప్రోత్సహిస్తు వారికి అండదండలు అందిస్తున్నది ఎవరనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. కొందరు రాజకీయ అండదండలు కోరుకుంటుంటే.. మరికొందరు సోకాల్డ్ జర్నలిస్టుల అండదండలు కోరుకుంటున్నారనే విషయం ప్రస్తుతం చర్చ సాగుతోంది. ఖమ్మంలోని కొందరికి, ఇల్లందు హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన కొందరు రౌడీషీటర్లకి ఓ జర్నలిస్టు ముసుగు ధరించిన సైబర్ క్రిమినల్ షెల్టర్లు ఇస్తూ అండదండలు అందిస్తున్నాడనే ప్రచారం ఇప్పుడు మీడియా, పోలీసు వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. పేకాట, బెట్టింగ్, అక్రమ దందాలు నిర్వహించే వారికి రౌడీ షీటర్లతో తాను అండదండలు అందిస్తుంటాడని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఇతడిపై అనేక కేసులు నమోదయి ఉన్నా ఇతని కదలికలపై పోలీసులు దృష్టి సారించడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి.. ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ రౌడీ షీటర్ల పై దృష్టి సారించి.. పోలీస్ మార్క్ చూపించాలని పలువురు కోరుతున్నారు.

# ఉద్యమానికి బీటలు

### వరస లొంగుబాట్లతో సతమతం

### బీజాపూర్ ఎస్పీ ఎదుట 103 మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల, (ప్రభాతవార్త) :** దాదాపు నాలుగు దశాబ్దాల పాటు చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో సామాంతర పాలన చేసిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ప్రాంతంలో నేడు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గడిచిన ఏడాదిన్న కాలంలో మునుపెన్నడూ చవిచూడవి ఎన్ కౌంటర్లు లొంగుబాట్లు ఆపార్టీ కకావికలం చేస్తుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత సమాజాన్ని చూస్తారని ప్రకటించారు. అందుకు అణుగుణంగానే నేటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యులను ఐదుగురు పోగొట్టుకున్న పార్టీకి మరో ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు సుజాత మల్లోజుల వేణుగోపాలరావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దట్టమైన దండకారణ్యంలో వర్షాకాలంలో సైతం విశృత కూబింగ్ చేపడుతున్న భద్రతా బలగాల గాలింపు చర్యలను ఎదుర్కొవడం మావోయిస్టులకు పెను సవాల్ గా మారింది. భద్రాతా బలగాల దాటికి తట్టుకోలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉద్యమాన్ని ముందుకు సాగిస్తున్నారు కొందరు. మరికొందరు పార్టీలో ఉండి ప్రాణాలు పోగొట్టుకోవడం కన్నా లొంగిపోయి ప్రజా జీవనంలో కలవడమే మంచిది అన్న అలోచనతో లొంగుబాట్లకు శ్రీకారం చుట్టారు. నెలరోజుల క్రితం బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎదుట 80 మంది మావోయిస్టులు లొంగిపోగా తాజాగా గురువారం 103 మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనం కలిగించింది. లొంగిపోయిన వారిలో ఇరవై మంది మహిళలు ఉన్నారు. మరో 49 మంది పై సుమారు కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షన పరిహారం ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల నగదును అందజేసారు. మావోయిస్టు ఉద్యమంలో ఉండి సాందించేది ఏమి లేదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలు వినియోగించుకోవాలని జనజీవన స్రవంతిలో కలిసిపోయి ప్రశాంత జీవనం గడపాలని ప్రభుత్వం లోన్ వర్రాట్ (ఇంటికి రండి) కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోతున్నారని ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.

# జిత్తులమారి ఎత్తులు

పేట సొసైటీ అక్రమాలపై విచారణ మొదలు
ఎంక్వయిరీ సజావుగా సాగుతుందోలేదో
వ్యవస్థని గుప్పిట్లో పెట్టుకున్నవారిదే పైచేయి అవుతుందా
రెండు నెల్లకు పైగా సాగనున్న అధ్యయనం
గడచిన ఐదేళ్ళకాలపు లావాదేవీలన్నీ తవ్వితీస్తారట
తనకో సీటు ఏర్పాటు చేయాలన్న విచారణాధికారి
మానేపల్లి కి నోటీస్ జారీ
రిజిస్టర్డ్‌పోస్ట్ ఎందుకు చేసినట్లు
తవ్వేకొద్దీ అవినీతి ఊట ఊరుతుందా
వ్యవసాయ కళాశాల సమాచారం బయటికొచ్చిందా లేదా
ఎప్పటికప్పుడు ప్రభాతవార్త అందిస్తుంది

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

వందలాది రైతుల మనుగడకు ఊపిరిలూది.,వారిని ఆర్థికంగా నిలబెట్టి., తనకంటూ ఓ ప్రతిష్ఠని మూటగట్టుకున్న అశ్వారావుపేట సహకార పరపతి సంఘం నిలువునా నీరుగారిపోయింది. లక్షలాది రూపాయల సొసైటీ సొమ్ముకి జమాఖర్చులు లేక, అసలేం జరిగిందో ఆడిటర్లకే అర్థంకాక అప్రదిష్ఠ మూటగట్టుకుంది. పాపం పండి ఇన్నేళ్ళకు ఇందులో సాగిన అరాచకాలు, అక్రమాలకు చరమగీతం పాడే శుభఘబడియలు దగ్గర పడినట్లే అనిపిస్తున్నాయి. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎవి రాజశేఖర్‌ని విచారణాధికారిగా నియమించారు. తెలంగాణా సహకార చట్టం 1964 లోని సెక్షన్ 51 ప్రకారం ఎంక్వయిరీ నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. ఆర్డర్ జారీ అయింది. ఆ ఆర్డర్‌లో అధికారులు పొందుపరచిన అంశాలు ఆసక్తికరంగా ఉన్నాయి. అవేమిటంటే..,అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘ సీఈఓ యొక్క అవినీతి, ఇతరుల హక్కులు లేదా భావాలను పట్టించుకోకుండా అధికార అహంకారంతో (హై హ్యాండెడ్) వ్యవహరించిన అతని ప్రవర్తనపై మీద వచ్చిన ఫిర్యాదులపై ఈ విచారణ సాగుతుందని అందులో వివరించారు. దీనికోసం ఆ విచారణాధికారికి ఇక్కడి కార్యాలయంలో ప్రత్యేక సీటుని, డాక్యుమెంట్లు దాచుకోడానికి ఈ బీరువాని సమకూర్చారు. 2020 నుంచి 2025 దాకా ఈ సొసైటీలో సాగిన ప్రతీ లావాదేవీనీ విచారించనున్నట్లు ఆర్డర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీ ఏడాదికి సంబంధించిన ధాన్య,మొక్కజొన్న సేకరణ వివరాలు, నాన్ క్రెడిట్, ఫర్టిలైజర్ బిజినెస్ తదితర రిజిస్టర్లు ఈ ఐదేళ్లవి అందుబాటులో ఉంచాలని ఆ ఎంక్వయిరీ ఆర్డర్‌లో సొసైటీని ఆదేశించారు. ఆర్డర్ కాపీ అందిన కేవలం మూడు రోజుల్లోపుగా వీటిని విచారణాధికారి ముందర సమర్పించాలని కూడా ఇంచార్జి కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. రికార్డులు చెదలు పట్టాయనో లేక ఇంకే కారణాలతోనో తప్పించే ప్రయత్నాలు చెల్లబోవు.

### నోటీస్ జారీ అయినట్లేనా ?

కాగా ఎవరైతే విచారణని ఎదుర్కొంటున్నారో ఆ సిఈఓ దీనికి సంబంధించిన ఎంక్వయిరీ నోటీస్ అందుకున్నారా లేదా అనేదానిపై స్పష్టత లేదు. పోయిన నెల 29 తారీఖు నాటి సంగతిని గమనిస్తే.,విచారణాధికారి నోటీస్ పంపినప్పటికీ సదరు సీఈఓ అందుబాటులో లేకపోవడంతో, రిజిస్టర్ పోస్ట్ చేసినట్లు తెలిసింది.

మరి ఆయన దాన్ని ఎప్పుడు అందుకుంటారు, మరెప్పుడు విచారణాధికారి ముందర హాజరవుతారు, ఒకవేళ మరే ఆలోచనలైనా ఉంటే అప్పుడు ఎలాంటి చర్యలుంటాయి, అనేదే ఇప్పుడు ఆసక్తికర అంశం. పండుగ హడావిడి కారణంగా కాస్త ఆలస్యమవుతున్నప్పటికీ.,రానున్న సోమవారం నుంచీ విచారణ ముమ్మరంగా మొదలవుతుంది. ప్రతీ విషయాన్నీ క్షుణ్ణంగా కోటి కళ్ళతో గమనించబోతున్నారు. మూడు మాసాలపాటు ఇది సాగే అవకావమున్నది

### వ్యవసాయ కళాశాల నుంచి సమాచారం అందిందా

వ్యవసాయ కళాశాలకు సొసైటీ నుంచి సరఫరా కాబడిన (అరువు) ఎరువుల బాపతు డబ్బుకి సంబంధించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. రూ.4లక్షల 76వేల 996 లు మాయమైన సంగతిని ఇంతకు ముందే చెప్పాం. అసలీ లావాదేవీ ఏ సంవత్సరంలోదో, ఇప్పటిదాకా దీని గురించి ఎందుకు పట్టించుకోలేదో, కాలేజ్ వాళ్ళు ఇచ్చేశామని చెబుతున్నప్పుడు ఆ చెక్‌ద్వారా వచ్చిన డబ్బుని ఎవరు డ్రా చేశారో, ఇందులో ఎవరెవరి హస్తాలున్నాయో, అసలా తేదీ తేలితే ఎన్నాళ్ళుగా దీనిగురించి పక్కనపెట్టేశారో అంతా తేలిపోతుంది.

ఇది చిన్న విషయం కాదు. ఇందులో చాలా పెద్ద తలకాయలుండే అవకాశముంది. కాగా కళాశాలనుంచి వివరాలు తెప్పించమని విచారణాధికారి ఆదేశించినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. మరి వచ్చిందా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంలో ప్రస్తుత ఇంచార్జి కార్యదర్శిదే బాధ్యత. అదేవిధంగా వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుంచి రావాల్సిన ఎరువుల విక్రయపు సొమ్ము రూ.83,600, అజ్ఞాతపు బ్యాంకు అక్కౌంట్‌కి అక్రమంగా దారిమళ్ళిన రూ.1,45,000లు వీటి తాలూకూ భాగోతాలు ముందు తేలాల్సి ఉన్నది. ధాన్యం, మొక్కజొన్న సేకరణ లో కూడా పెద్దఎత్తున గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. విచారణ మొదలయింది కాబట్టి దీనిగురించి ఇంతకన్నా ఎక్కువగా మాట్లాడటం సరికాదు. అన్నింటికన్నా రుణమాఫీ సంగతి కూడా అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నది. ఇదిలా ఉంటే విచారణని తప్పుదారి పట్టించేందుకు కొందరు పెద్దలు జిత్తులుమారి ఎత్తులు అప్పుడే మొదలెట్టినట్లు సొసైటీలోనే అంతర్గత వార్తలు పుట్టుకొస్తున్నాయి. చూద్దాం ఏం జరుగుతుందో.

# ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి..

### దసరా ఉత్సవాల్లో మంత్రి పొంగులేటి

**ఇల్లందు, ప్రభాతవార్త:** ఇల్లందు పట్టణ, నియోజకవర్గ వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకాంక్షి ంచారు. పట్టణంలోని జెకె కాలనీ సింగ రేణి హైస్కూల్ గ్రౌండ్లో గురువారం విజయదశమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాం క్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వ హిస్తున్నదన్నారు. ప్రజలు ఏది కోరుకుంటే, వారి ఇష్ట ప్రకారమే పనిచేస్తు న్నామని తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రజలు నవరాత్రుల్లో నిష్ఠతో చేసిన పూజలతో వారి కోరికలను అమ్మవారు నెరవేర్చాలని వేడుకుంటున్నామన్నారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నా మన్నారు. అనంతరం రావణ వధ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్లు అనసూయ, మడతా రమా, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ లు మడత వెంకట్ గౌడ్, జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జాఫర్, పడిదల నవీన్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## సుశ్మితను సన్మానించిన ఆర్యవైశ్యులు



*తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణంలోని ఆర్యవైశ్యులు ఇంటికొకరు చొప్పున హాజరై ఇటీవల గ్రూప్ 1 పోస్ట్ సాధించిన గోపిశెట్టి సుశ్మితను సన్మానించారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె సుశ్మితను సన్మానించి, తల్లాడ ప్రతిష్ఠ పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని కోరారు. గోపిశెట్టిపై ఉన్న అభిమానమో లేక ఎన్నికల నేపథ్యం తెలియదు కాని ఆర్యవైశ్యులు ఇంటికొకరు చొప్పున హాజరై గోపిశెట్టి సుశ్మితను సన్మానించడం చర్చనీయాంశంగా మారింది. గతంలో గ్రూప్ 1కు ఎంపికైనప్పుడే ఇద్దరు, ముగ్గురు ఆర్యవైశ్యులు హాజరై సన్మానించి మూడు నెలలు కూడా పూర్తి కాకముందే శుక్రవారం ఆర్యవైశ్యులు కలిసికట్టుగా వెళ్ళి సుశ్మితతో పాటు తల్లిదండ్రులను కూడా సన్మానించి, అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం శేషగిరిరావు, జవ్వాజి నరసింహారావు, దారా విష్ణుమోహన్‌రావు, నంబూరి మోహన్‌రావు, జవ్వాజి నగేష్, బొజ్జా నరసింహారావు, బండారు నరసింహారావు, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరి శ్రీను, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్, గుర్రం కాంతారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఓను సన్మానించిన బాలపేట గ్రామస్థులు

*తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త*



గ్రూప్ 2 ఫలితాల్లో ఎంపిఓగా ఉద్యోగం సాధించిన పడాల రమేష్‌బాబును బాలపేట గ్రామస్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రమేష్‌బాబు తండ్రి నరసింహారావు తండ్రి చిన్నతనంలో చనిపోయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా పలు ఉద్యోగాలకు ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో గ్రూప్ 2లో ఎలాగైనా ఉద్యోగం సాధించాలని పట్టుదలతో శ్రమించి ఎంపిఓగా ఉద్యోగం సాధించడంతో మిత్రులు, సహచరులు, గ్రామస్థులు చిట్టెం నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో సన్మానించారు. రమేష్‌బాబు సోదరుడు కూడా నాలుగు సంవత్సరాల నుండి ఎస్సై ఉద్యోగం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెం రామారావు, పాలెపు రామారావు, చిట్టెం నాగేంద్రబాబు, ఆపతి వెంకట రామారావు, శ్రీను, తోట హనుమంతరావు పాల్గొన్నారు.

## ఓ రౌడీ షీటర్ పై మరో ఇద్దరు రౌడీ షీటర్ల దాడి.

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*



దసరా పండుగ వేళ రౌడీ షీటర్ల పరస్పర శుభాకాంక్షలు.. అకస్మాత్తుగా .. వారిలో వారికి వైరం ఒకరిపై మరో ఇద్దరు దాడి ఖమ్మం నగరంలో తీవ్ర కలకలం రేపాయి. దీనికి సంబంధించిన బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖమ్మం శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 16 లో లో గోలెపు గణేష్ అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. ఈనెల రెండవ తేదీన అతడి ఇంటికి దసరా శుభాకాంక్షలు చెప్పేందుకు ఖమ్మం కాల్వ ఒడ్డు ప్రాంతానికి చెందిన భద్రుల్లా అనే మాజీ రౌడీషీటర్, ఇల్లందు ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ జె కే మహేష్ వారి అనుచరులు మరో 10 మంది కలిసి వచ్చారని అందరూ కలిసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుతున్నారని అనంతరం ఖమ్మం నగరానికి చెందిన, ఓ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న తురగా రాజేంద్రమూర్తి, అలియాస్ టిఆర్ మూర్తి కి అనకువగా ఉండాలని, అతని చెప్పినట్లు వినాలని రౌడీ షీటర్ గణేష్ ను వారందరూ కలిసి బెదిరించారని, అందుకు గణేష్ ఒప్పుకోకపోవడంతో.. దుర్భాషలాడుతూ అతడిని ఇంటి నుంచి బయటికి పక్కనే ఉన్న ఖాళీ స్థలానికి తీసుకొచ్చి వారితో తెచ్చుకున్న బీరు బాటిళ్లు, కార్ లో ఉన్న రాడ్డుతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారని బాధితుడు గణేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. గణేష్ కు తలపై, మొహంపై, వీపు, భుజాలపై తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఫిర్యాదు మేరకు ఖానాపురం హవేలీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ఒకర్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. మరికొందరు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో విలేకరి పాత్ర పైనా, రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులతో అతడికి ఉన్న సంబంధాల పైన పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## నడి రోడ్డు పై యువకుడిని చితకబాదిన గుర్తు తెలియని వ్యక్తులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



ఓ యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చితకబాది వెళ్లిన సంఘటన నేలకొండపల్లిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ఓ కారులో దిగారు. అక్కడ ఉన్న నేలకొండపల్లికి చెందిన రమేష్ అనే యువకుడి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. జనం అంతా చూస్తుండు గానే మూకుమ్మడి దాడి చేశారు. అక్కడ ఉన్న జనంకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎందుకు దాడి చేస్తున్నారో తెలియదు, కానీ ఆయువకుడు పై దాడి ని స్థానికులు అడ్డుకున్నారు. సినిమా పక్కీలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి కారులో వెళ్లారు. ఈ నేపథ్యంలో స్థానికులకు దాడి చేసిన వారికి మధ్య వాదనలు జరిగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సదరు క్షతగాత్రుడు రోడ్డు పై స్పృహ తప్పి పడిపోయాడు. కాగా ఈ దాడి కి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఇల్లందు గెస్ట్ హౌస్ లో అప్రెంటిస్ట్ యువకుడికి గాయాలు

*కొత్తగూడెం సింగరేణి,ప్రభాతవార్త అక్టోబర్ 3:*

కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ వర్క్ షాప్ లో అప్రెంటిస్ట్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ కు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం ఇల్లందు గెస్ట్ హౌస్ లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి, సింగరేణి వర్క్ షాప్ లో ఎలక్ట్రికల్ విభాగంలో అప్రెంటిస్ట్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ ను ఇల్లందు గెస్ట్ హౌస్ లో బతుకమ్మ సందర్భంగా ఏర్పాటు చేసిన అదనపు విద్యుత్ లైట్లను తొలగించుటకు పంపించగా లైట్లు విప్పే క్రమంలో నిచ్చెనపై నుండి కిందపడ్డాడు. ఇమ్రాన్ తల పగిలి తీవ్ర గాయాలు అవటంతో హుటాహుటిన దగ్గర్లో ఉన్న ఆర్.ఎం.పి డాక్టర్ వద్దకు వెళ్లి ప్రాథమిక చికిత్స తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఏజీఎం రాజీవ్ కుమార్ గాయపడ్డ ఇమ్రాన్ తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం సింగరేణి ఆసుపత్రికి తరలించారు. సింగరేణి వైద్యాధికారులు ఇమ్రాన్ ని పరీక్షి ంచి తలకు 9 కుట్లు వేశారు. తలకు తీవ్ర గాయమైన ఇమ్రాన్ ను అడ్మిట్ చేయకుండా సాయంత్రం 6:30 కు డిస్చార్జ్ చేయడం విస్మయానికి గురిచేస్తుంది. కనీసం 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచాల్సింది పోయి సాయంత్రం కల్లా డిశ్చార్జ్ చేయడం వెనుక వైద్య అధికారుల నిరక్ష ్యం తేటతెల్లం అవుతుంది. అప్రెంటిస్ట్ గా పని చేసే యువతీ యువకులను పక్కనుండి పని నేర్పించాల్సిన ఎలక్ట్రిషన్ మరియు సూపర్వైజర్లు నిరక్ష ్యంగా వాళ్లను వదిలేయడం తో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. అప్రెంటిస్టులను నిచ్చెనపై ఎక్కి పని చేయించకూడదు అనే నిబంధన సింగరేణిలో ఉన్నప్పటికీ అవేవీ మాకు పట్టవు అన్నట్టుగా అధికారులు వ్యవహరించడం కార్మికులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇదిలా ఉండగా గాయపడ్డ ఇమ్రాన్ ఈ ప్రమాదం తన తప్పిదం వల్లే జరిగిందని లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అని కార్మికుల్లో చర్చ జరుగుతుంది. బాధితుడు స్వయంగా తన తప్పును ఒప్పుకున్నాడా లేక అధికారుల బెదిరింపులకు భయపడి సంతకం చేశాడా అనేది చిదంబర రహస్యం . ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేలుకొని ఈరోజు జరిగిన దురదృష్ట ఘటన పునరావృతం కాకుండా చూడాలని అప్రెంటిస్ట్ తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## తల్లాడలో ఘనంగా బోనాల సంబరాలు



*తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త*

స్థానిక కోట మైసమ్మ ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా శమీ పూజ, బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఒకేసారి పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం కొద్దిసేపు రహదారి కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ, నంబూరి మోహన్‌రావు, జవ్వాజి నరేష్, గుర్రం కాంతారావు, అనుమోలు సర్వేశ్వరరావు, పసుమర్తి బసవయ్య, జవ్వాజి నరసింహారావు, నగేష్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మత్తులో అమ్మమ్మని కొట్టి చంపిన యువకుడు.



*అక్టోబర్ 3 ప్రభాతవార్త ఎర్రుపాలెం...*

... ఎర్రుపాలెం: మండల పరిధిలోని సఖినవీడు గ్రామంలో శుక్రవారం మద్యం మత్తులో అమ్మమ్మని మనుమడు తీవ్రంగా కొట్టి చంపిన ఘటన చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శాఖముడి పద్మావతి (63) అనే వృద్ధురాలిని ఆమె కుమార్తె కొడుకు తల్లిదండ్రులు చనిపోవడంతో తన దగ్గరే ఉంటున్నాడని. మద్యం, గంజాయి, బెట్టింగ్ లకు బానిస అయిన యువకుడు చీరాల సాయి తనను మందలించిన కారణంగా అమ్మమ్మను తలపై ఇనుప రాడ్ తో తీవ్రంగా కొట్టడంతో రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న వెంటనే వైరా ఇంచార్జి ఏసిపి రఘు,మధిర సీఐ మధు,ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

*.పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవా*



పైనుబల్లి మండల కేంద్రంలోని బిసి కాలనీ మసీద్ రోడ్డు యు టర్న్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పడిగా సాయి (25) అనే యువకుడు దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే.. పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామానికి చెందిన పడిగా సాయి దసరా (గురువారం) సందర్భంగా తన మిత్రులతో కలిసి సరదాగా గడిపి స్నేహితుడి కొత్త బైక్ తో ట్రైల్ డ్రైవింగ్ చేద్దామని మరో స్నేహితుడు సిద్ధార్థ కలిసి కొత్తగూడెం జాతీయ రహదారిపై వెళుతుండగా బైక్ అదుపు తప్పి పెనుబల్లి మసీదు వద్ద యు టర్న్ తీసుకుంటున్న టిప్పర్ లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి తలకు బలమైన గాయం అయింది. హుటాహుటిన 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికత్స అనంతరం ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మరో యువకుడు జల్లరావు సిద్దార్థ కు కూడా తలకు గాయమవడంతో ఖమ్మం తరలించారు. ఈ ఘటనపై వీఎం బంజర్ ఎస్ ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నేలకొండపల్లిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి లోని కట్టలమ్మ చెరువుకట్ట వద్ద శుక్రవారం ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ప్రమాదం కు గురైంది. ఖమ్మం కు చెందిన నాగరాజు అనే వ్యక్తి నేలకొండపల్లి నుంచి ఖమ్మం వైపు వెళ్తుండుగా స్థానిక కట్టలమ్మ చెరువుకట్ట వద్ద కు రాగానే బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైయ్యాయి. అదే సమయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ప్రమాదం ఘటన ను చూసి క్షతగాత్రుడు కు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ కు పంపించారు.

## ఫర్నీచర్ ధ్వంసం చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

*తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త*

రామానుజవరం పాఠశాలలో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారని ప్రధానోపాధ్యాయుడు తాళ్ళూరి వెంకటప్పయ్య ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమెదు చేశారు.ఈ మేరకు ధ్వంసం చేసిన రామకృష్ణారెడ్డి, వీరశేఖర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డిలపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ సత్తా చూపాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గంగోలు గ్రామంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ నందు సీనియర్ నాయకులు మడకం ముత్తయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్,సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు మాట్లాడుతూ... మండలంలోని ప్రజలు సిపిఐ పార్టీ తరపున నిలబడిన ప్రజాప్రతినిధులను అత్యధికంగా గెలిపించాలని, ప్రజా సమస్యల పరిష్కరించి అవకాశం కల్పించాలని ప్రజల పక్షాన మనం చేసిన పోరాటాలు విజయానికి బాటలు వేస్తాయని,అందుకు పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సర్పంచులు దుమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ ఎల్లారెడ్డి, మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్,కాకా వెంకటేశ్వర్లు, అన్నం శ్రీనివాసరెడ్డి,చప్పిడి రామచంద్రరావు, పాయంరాజు,కొర్స కోటేష్, గొంది నాగేశ్వరరావు,అమరవాది శంకర్,రాచకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 షెడ్యూల్ ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

## - జిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ



**చర్ల, అక్టోబర్ 3, (ప్రభాతవార్త) :**
5 షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు.శుక్రవారం చర్లలో బెండబోయిన సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ వార్డుమెంబర్ ఎంపీటీసీ జడ్పిటిసిలు ఎన్నికలు 2018 పంచాయతీరాజ్ చట్టం రాజ్యాంగ వ్యతిరేకంగా స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ 1998 షెడ్యూల్ ఏరియాస్ పేస ప్రకారం సర్పంచ్ వార్డ్ నెంబర్ ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో చట్ట విరుద్ధంగా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారని 5 షెడ్యూల్ ఏరియాలలో ఏజెన్సీ ప్రాంతాలలో పేసా చట్టం పార్లమెంట్ 1998 రూల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని. 2018 పంచాయతీరాజ్ చట్టం రాజ్యాంగ విరుద్ధం ఎన్నికల నోటిఫికేషన్ అది చెల్లదని ఏజెన్సీలో పేసా చట్టం 1998 ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో భీరబోయిన శేఖర్ కల్లూరి సీతారాములు కొమరం భుజంగా రావు కల్లూరి లక్ష్మణ్ కల్లూరి రామారావు శ్యామల మల్లేష్ ఇర్ప కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడిఏ కార్యాలయం ఆవరణలో వాహన పూజలు



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఆది శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధం ఎంతో శక్తి కలిగి ఉంటుందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం డ్రైవర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు రాఘవులు అన్నారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో దసరా పండుగను పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయంలోని వాహనాలకు సాంప్రదాయ బద్ధంగా డ్రైవర్ లందరూ కలిసి వాహన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ధర్మంగా మనము మనకు కేటాయించిన వాహనాలలో అధికారులను తీసుకొని ప్రతి మారుమూల ప్రాంతంలో పర్యటిస్తూ ఉంటామని, మనమందరం మనం పర్యటించే వాహనము ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా, మనం క్షేమంగా ఉంటూ ఎదుటివారిని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆదిశక్తి స్వరూపిణి అయిన జగన్మాత మనల్ని కాపాడుతూ ఉంటుందని, దానిని పురస్కరించుకొని దసరా పండుగ రోజు ఆదిశక్తి స్వరూపిణి అయిన దుర్గామాతను పూజించి ఆయుధ పూజ చేయడం సాంప్రదాయమని, ప్రతి ఆయుధం ఎంతో శక్తిని కలిగి ఉంటుందని ఆయన తెలుపుతూ, విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని చాలా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే డ్రైవర్లు అయినా మనం ప్రతిరోజు తమకు కేటాయించిన వాహనాలను శుభ్రం చేసుకుని తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని, మనతో ప్రయాణం చేసే అధికారులకు క్షేమంగా గమ్యస్థానానికి చేర్చి మన కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే డ్రైవర్లు మడకం వెంకటేశ్వర్లు, సురేష్, జానయ్య, అయిలయ్య, జామ్ లాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీ ్మనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ ్మ నగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు(అబ్బులు) మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముందుండి దేశాన్ని నడిపించి, భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయులు మన జాతిపిత మహాత్మ గాంధీజీ అని,ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలి, అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి(సత్యాలు),మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు(శివాజీ), కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గద్దం బాలాజీ, కోడి చంటి, పొడియం సుబ్బారావు, మోత్కూరి శ్రీకాంత్, కొండపల్లి నరేంద్ర,ఎస్ కె ఖాదర్ పాషా,పాయం వెంకటేశ్వర్లు, కట్టోజు చంటి, కోర్స సీతారాములు,జెట్టి రామకృష్ణ, అల్లాడి వెంకటేష్,రాయపూడి

# సిఆర్ పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా అభియాన్



**చర్ల, అక్టోబర్ 3 ( ప్రభాతవార్త ):** సిఆర్పీఎఫ్ 81బీఎన్ సత్యనారాయణ పురం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్.కొత్తగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామస్తులు అందరు సంఘటితంగా మన పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిఆర్పీఎఫ్ 81బీఎన్ కమాండెంట్ ముకేష్ కుమార్ అన్నారు.మెదట ఈ కార్యక్రమాన్ని బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజేష్ డోగ్రా జండా ఊపి ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న పిచ్చి చెట్లను పొదళ్లను చెత్తాచెదారాన్ని శుభ్రం చేసారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం పరిశరాల పరిశుభ్రత మాత్రమే కాదని సమాజంలో సమగ్రత, పరస్పర సామరస్యం మరియు సహకార స్ఫూర్తిని బలోపేతం చేయడం కోసమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ యాదవ్ మరియు ఆర్.కొత్తగూడెం గ్రామపౌరుల పెద్దలు పాల్గొన్నారు.




# సాయి మందిరంలో పుణ్య తిథి వేడుకలు

## - లక్ష రూపాయలు విరాళం



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించామని అధ్యక్షుడు కొమ్మనాపల్లి ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ షిరిడి సాయిబాబా వారు మహా సమాధి పొందిన రోజు సందర్భంగా విజయదశమి ఉదయం బాబాకు పాలతో అభిషేకం తదుపరి స్వర్ణ ఆభరణాలు అలంకరించి హారతి పాడారు. పుష్పాలతో బాబా సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు.అష్టోత్తర నామార్చన జరిపారు. భద్రాచలం వాస్తవ్యులు దుద్దుకూరి శివకేశవరావు, సునీతా దంపతులు విజయదశమి రోజు పూల అలంకరణ కు మరియు అన్న ప్రసాదమునకు లక్ష రూపాయలు విరాళం అందించారు.మధ్యాహ్నం 1400 మంది బాబా అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు,కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు టు కొమ్మనపల్లి వెంకటరమణ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మ్యూజియంకు పెరుగుతున్న జనాధారణ

## - ఐటీడిఏ పిఓ బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్



మ్యూజియంను వర్షాలు కురుస్తున్న ట్రైబల్ మ్యూజియంకు వచ్చే సందర్శకుల తాకిడి పెరుగుతూనే ఉందని, దేవస్థానం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం ట్రైబల్ మ్యూజియం నకు వచ్చే సందర్శకుల గురించి మ్యూజియం నిర్వాహకుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని దేవస్థానంకు వచ్చే భక్తులు ట్రైబల్ మ్యూజియంను ఆటో డ్రైవర్ల సహకారం వలన భక్తులు మ్యూజియంనుసందర్శిస్తున్నారని, హైదరాబాదు నుండి వచ్చిన భక్తులు కాక భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఆటో రిక్షాల ద్వారా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి పాత తరం గిరిజన పెయింటింగ్ చిత్రాలు కళాఖండాలు తనివి తీర చూసి ఆనందం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.ప్రస్తుతం ఈ మ్యూజియంలో చిన్నారులకు క్రీడ వస్తువులే కాకుండా చిట్టి చేతులతో నడిపే నావలు, రిమోట్ కంట్రోల్ తో తిరిగే వాహనాలు మరియు ఐటీడీఏ చరిత్రకు సంబంధించిన ప్రత్యేకమైన బోర్డు మరియు స్వాగత బోర్డు ఏర్పాటు చేయడంతో మ్యూజియం సందర్శించే ప్రజానీకానికి మ్యూజియం లోపలికి ప్రవేశించక ముందే మ్యూజియంలో ఉన్న కళాఖండాల పూర్తి సమాచారం తెలిసిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, సిబ్బంది జామ్ లాల్, జానీ, బుజ్జి, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందిస్తాం

**- పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని**




చుంచుపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలం బాబుక్యాంప్ గ్రామపంచాయతీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించడం జరిగింది. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరతమాత విగ్రహం, బతుకమ్మ చేతబట్టిన తెలంగాణ ఆడపడుచుల విగ్రహాలను కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా విచ్చేసి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో అక్కడికి వచ్చిన ప్రజలతో అందరు భక్తి శ్రదలతో ఉండాలని దసరా రోజు ఇలా ఈ కార్యక్రమానికి విచేయటం చాలా సంతోషంగా ఉందని అందరికి దసరాశుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన పెద్దలను శాలువాలతో సత్కరించి ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని కోరడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ప్రతిపాదనను పరిశీలిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, జిల్లా సమితి సభ్యులు బాబు క్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పొలమురి శ్రీనివాస్, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి బాబ్జి, సిపిఐ పార్టీ బాబుక్యాంప్ శాఖ కార్యదర్శి అల్లకొండ కోటి, చుంచుపల్లి మండల ఏ ఐ వై ఎఫ్ అధ్యక్షులు జోగా అమ్ములు, ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, సదా, పాషా, తవటం మురళి, బాబుక్యాంప్ యూత్ ప్రసిడెంట్ లక్కమోళి, భక్తులు, బస్తివాసులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నూతనంగా నిర్మించిన జిఎం కార్యలయంలో గాంధీ జయంతి వేడుకలు

**- కార్యకలాపాలను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జీఎం**



రుద్రంపూర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 3ఇంక్లైన్ నందు నూతనంగా నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయంలో గురువారం ఘనంగా జాతీయ పితామహుడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు, కార్యకలాపాలను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు ప్రారంభించారు. ఈ ఏడాది మే 31వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధనశాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రారంభించబడిన నూతన జనరల్ మేనేజర్ కార్యాలయంలో గాంధీ జయంతి, విజయదశమి పర్వదినము సందర్భంగా నూతన జనరల్ మేనేజర్ కార్యాలయ పరిపాలన కార్యాకాలపాలను ఆరంభించే కార్యక్రమము డైరక్టర్(ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్ (పి పి) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ... సత్యం, అహింస, సరళత, సమాజ సేవ వంటి గాంధీజీ ఆలోచనలు యుగయుగాలపాటు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న శుభ్రత, స్వావలంబన, నైతికత నేటి సమాజానికి కూడా అత్యంత అవసరమని తెలియజేసారు. అలాగే సంస్థ ఉద్యోగులు, కార్మికులు మరియు కుటుంబ సభ్యులు గాంధీజీ బాటలో నడవాలని, అందరూ కలసి స్వచ్ఛత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని గాంధీజీ స్వప్నాన్ని నెరవేర్చాలని, తరతరాలకు గాంధీజీ జీవితం ప్రేరణ అని గుర్తుచేసిన జనరల్ మేనేజర్ గారు, దేశం మరియు సింగరేణి అభివృద్ధికి గాంధీజీ సిద్ధాంతాలను మనమందరం ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు ప్రాతినిధ్య సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, డీజీఎం (పర్సనల్) జి.వి మోహన్ రావు, డీజీఎం ( ఐఈడి) ఎన్. యోహాను ఇతర విభాగాల అధిపతులు అధికారులు కార్యాలయ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 5.0 నిర్వహణ ప్రారంభం

రుద్రంపూర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:




కేంద్ర ప్రభ్నుత్వ మరియు కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమాన్ని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది. ఈ నేపథ్యలో కొత్తగూడెం ఏరియా లో ఈ కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ శాలేంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమాలలో ఉద్యోగులు, అధికారుల ముందు శుభ్రత, పారదర్శకత, సమయపాలన, సామర్థ్యవంతమైన కార్యనిర్వహణ ముఖ్యమని వివరించారు. కార్యాలయం, పరిసరాలను శుభ్రముగా ఉంచడం పని ఫైళ్లను సమయానుకూలంగా నిర్వహించడం, పెండింగ్ పనులను తక్షణమే పరిష్కరించడం, ఉద్యోగి మరియు పౌరులకు సౌకర్యవంతమైన, పారదర్శక సేవలు అందించడం ప్రతి ఉద్యోగి స్పెషల్ క్యాంపెయిన్ 5.0 విజయానికి కృషి చేయాలని కోరారు. తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒకరు స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు ప్రాతినిధ్య సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, డీజీఎం (పర్సనల్) జి.వి మోహన్ రావు, డీజీఎం ( ఐఈడి) యోని యోహాను ఇతర విభాగాల అధిపతులు అధికారులు కార్యాలయ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా...

**- అంబరాన్నంటిన సంబురాలు...**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచినా రామలీలా**

**- ఆయాలయాల్లో ప్రత్యేక పూజలు...**







కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. గురువారం జిల్లా ప్రజలు సంతోషంగా పండుగ వేడుకలు జరుపుకున్నారు ఉదయమే ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి దేవీ నవరాత్రులు చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆయా మండపాల వద్ద అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా జరుపుకునే విజయదశమి పండుగ రోజు రాత్రి కొత్తగూడెం సింగరేణి రైటర్ బస్తి లో ఏర్పాటుచేసిన రావణ సంహారం రామలీల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది బాణ సంచాలు కాల్చడంతో పాటు జమ్మి పూజ నిర్వహించి ప్రతి ఒక్కరు జమ్మి ఆకులను తమ ఇళ్లకు తీసుకెళ్లారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు...

**- ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ కోరిన ఎంపీ**

**- ఫలించిన ఎంపీ రఘురాం రెడ్డి కృషి**

కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ లో చర్చించి, మంజూరు చేయాల్సిందిగా గతంలో కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో తాజాగా కేంద్రం స్పందించి మంజూరు చేసింది. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేటాయించగా అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఈ మేరకు ముందుకు రావాలని కోరగా చేసిన అభ్యర్థనలు ఫలించాయి. ఎంపీ రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఇన్సెంటివ్ చెల్లింపులో జాప్యంపై ఏఐటియుసి నిరసన

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం దసరా పండుగ సందర్భంగా ఇన్సెంటివ్ గా 5500చెల్లించే విషయంలో జరిగిన జాప్యం పై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు తీవ్ర నిరసనను తెలియజేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెం లోని విద్యానగర్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వద్దకు వెళ్లి బ్యాంకు మేనేజర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సింగరేణి యాజమాన్యం నిర్ణయం మేరకు హెచ్డిఎఫ్సి బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ప్రారంభించి లావాదేవీలు నిర్వహిస్తున్నప్పటికీ ట్రాన్సాక్షన్ సకాలంలో జరగడంలేదని విమర్శించారు. బుధవారం నాడు బ్యాంకులో చెక్కులు, కాంట్రాక్ట్ కార్మికుల అకౌంట్స్ లిస్టులను సమర్పించినప్పటికీ శుక్రవారం వరకు కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో డబ్బులు పడకపోవడం సరికాదని యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కృష్ణ ఫర్లు విమర్శించారు. తక్షణమే ఇన్సెంటివ్ డబ్బులు చెల్లింపుకు చర్యలు తీసుకోపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్, కే నరసింహ, శంకర్, అనసూయ, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కొత్వాల పర్యటన

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం...**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



స్థానిక సంస్థలకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు పాల్వంచ మండలం పరిధి లోని పలు గ్రామాల్లో శుక్రవారం కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. మండలం పరిధిలోని దంతెల బోర, ఎస్సీ కాలనీ, సంగెం, నారాయణరావు పేట, నాగారం, రంగాపురం, నాగారం కాలనీ, జగన్నాథ పురం, తోగ్గుడెం, తదితర గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, డిష్ నాగేశ్వర రావు, బండి నాగరాజు, తోడోజు బ్రహ్మాచారి, ధర్మసోత్ రాములు, బానోత్ బాలాజీ, మెంటం రాము, తెల్లం మల్లేష్, మల్లయ్య, కొర్రయ్య, కోలేటి రాంబాబు, మక్బూల్, శ్రీలత రెడ్డి, కన్నయ్య, గంగుల వెంకటేశ్వర్ రెడ్డి, మంచ్య, పర్వ సురేందర్ రెడ్డి, దేవా, హతిరాం భూక్య ప్రసాద్, సమ్మయ్య, కొండం పుల్లయ్య, మాలోతునంద నాయక్, బండపల్లి వెంకటనారాయణ, కృష్ణారెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, కీసర రామ్మూర్తి, భూక్య గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తాల వీరన్న సన్నిధిన ఎస్పీ, డిఎస్పీ పూజలు

**- పురాతన కట్టడాలపై ఆరా...**

**- ఎస్పీ రోహిత్ రాజు..**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**




చంద్రుగొండ మండలంలోని...గురువారం విజయదశమి సందర్భంగా జిల్లా పోలీస్ బాస్ లు చంద్రగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు కనిగిరి గుట్టల పై వేచి ఉన్న హస్తాల వీరన్న సన్నిధిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పోలీసుల వివరాలు ప్రకారం విజయదశమి సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ లోనూ ఆయుధ పూజ నిర్వహించి అనంతరం పండగ సందర్భంగా కొంత సమయం ఆహ్లాద కరుణ మైన వాతావరణంలో ఉన్న హస్తాల వీరన్న స్వామిని దర్శించుకోని కొంత సమయాన్ని గడపాలని ఆకాంక్షతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ. డీఎస్పీ అబ్దుల్లా రహమాన్ ఆధ్వర్యంలో కనిగిరి గుట్టల పై ఉన్న రాతి కట్టడాల దేవాలయాన్ని సందర్శించి పక్కనే ఉన్న వాటర్ ఫాల్స్ వద్ద సెల్ఫీలు దిగుతూ జిల్లా బాస్ మనీ సంగతే మరిచి వారి సిబ్బందితో సందడి చేసినారు. ఈ ప్రాంతం టూరిజానికి ఎంతో ప్రాముఖ్యమైనది ఈ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ఈ కనిగిరి గుట్టలను దర్శించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుండి స్టూడెంట్స్ వస్తుంటారు వారికి ఎలాంటి ఆ సౌకర్యాలు కలగకుండా వాటర్ ఫాల్స్ పరిసరాల ప్రాంతాన్ని పరిశుభ్రంగా చూసుకోవలసిన బాధ్యత స్థానిక ఎస్సై శివరామ కృష్ణ దృష్టి సారించాలని సూచించారు. అనంతరం గ్రామస్తుల తో హస్తాల వీరన్న స్వామి మరియు కనిగిరి గుట్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలలోని బెండల పాడు గ్రామస్తులతో పాటు పోలీస్ సిఐలు. ఎస్సైలు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువ కబ్బడ్డీ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా ముగిసిన కబడ్డీ పోటీలు

**- యువత క్రీడల్లో రాణించాలి : మెచ్చా నాగేశ్వరరావు**

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 03(ప్రభాతవార్త):**





విజయదశమి పర్వదినంను పురస్కరించుకుని. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో యువ కబ్బడ్డీ కమిటీ ఆధ్వర్యంలో దేవి మడపం ఆవరణంలో నవరాత్రులు సందర్భంగా కబ్బడ్డీ క్రీడా పోటీలను గ్రామస్థాయిలో యువకులు నిర్వహించారు. బుధవారం, గురువారం జరిగిన కబ్బడ్డీ క్రీడా పోటీల్లో ఏడు జట్లు పాల్గొన్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు క్రీడా పోటీలకు విచ్చేసి. యువత క్రీడా స్ఫూర్తితో ఆటల్లో రాణించాలని. క్రీడాకారులకు విజయభావాలను వ్యక్తపరిచారు. క్రీడా పోటీల్లో క్రీడాకారులు చాకచక్యంతో కనబరిచిన ప్రతిభలను చిన్నారులు, పెద్దలు ఆసక్తికరంగా తిలకించారు. మొదటి బహుమతిని కొమరం భీమ్, రెండో బహుమతిని సెవెన్ బుల్లెట్స్ జట్లు కైవసం చేసుకున్నాయి. క్రీడాకారుడు తాటి నాగరాజు. బెస్ట్ రైడర్, డిఫెండర్ స్థానం దక్కించుకున్నాడు. విజేతలుగా నిలిచిన కబ్బడ్డీ జట్లు క్రీడాకారులకు పలువురు పెద్దలు బహుమతులను అందజేశారు. గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించిన యువ కబడ్డీ కమిటీ సభ్యులను, క్రీడాకారులను ప్రజలు, క్రీడాభిమానులు గ్రామ పెద్దలు అభినందించారు.

# పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి

**- ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలని, అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ఐకమత్యంతో జరుపుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు ఏరియాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలని అన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమని అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేషాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జములయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్.కె.ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, మునిగడప వెంకన్న, రమణమూర్తి, ఖయ్యూం, కమల్, మధు, తూముల శీను, మండలరాజు, పాటి మోహన్, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బి.సత్యనారాయణ చారి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి గృహప్రవేశంలో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండలం లోని నారాయణపురంలో నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు..

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



భారతదేశానికి గర్వకారణమైన ఇద్దరి మహనీయులు ఒక తారీఖున ఒక రోజునే జన్మించటం అనేది చాలా అరుదైన విషయం మోహనదాస్ కరంచంద్ గాంధీ వీరు 1869 పోరు బందర్ లో జన్మించారు. వీరికి జాతి పీత అనే బిరుదు కూడా ఉంది, వీరినివాదం అహింస నివాదం, లాల్ బహుదూర్ శాస్త్రీ అనేది వారు డిగ్రీ పూర్తి చేసినప్పుడు డిగ్రీలో ఇచ్చిన బిరుదు, భారతదేశానికి రెండో ప్రధానమంత్రిగా చేశారు, వీరినివాదం జై కిసాన్ జై జవాన్, 1965లో పాకిస్తాన్ యుద్ధంలో దేశాన్ని ధైర్యంగా ముందుకు నడిపించిన వారు వీరు, ఈ ఇద్దరు మహనీయుల పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ ఆర్యవైశ్య మహాసభ వారి ఆధ్వర్యంలో వారికి పూలమాలమృతం చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి పుణ్యమూర్తులు మహనీయులు మనదేశంలో జన్మించి మనకి నాయకత్వం వహించటం మన అదృష్టం, మనము వారి అడుగుజాడల్లో నడవాలి అందర్నీ నడిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, డోగిపర్తి నగేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కొప్పారపు వీరబాబు, వాసవి క్లబ్ నాయకులు దేవి ప్రసాద్, వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ అధ్యక్షులు సంక సర్వేష్, సంక రమ, సెక్రటరీ దార శంకర్, ట్రెజరర్ దొంతు మోనిక, జిల్లా వాసవి క్లబ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుబ్బ దుర్గా, వంకదార ఇందిరా, బచ్చు నాగేంద్ర, సునీల్ అగర్వాల్, కంచన్, నరసింహారావు, గుబ్బ చంద్రశేఖర్, రామలింగేశ్వరరావు ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## చందుర్తిలో ఘనంగా దసరా వేడుకలు

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో దసరావేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈవేడుకల్లో భాగంగా బండపల్లి లో వెంకటేశ్వర స్వామి, చందుర్తిలో శ్రీసీతారామ చంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిం చారు. గ్రామాల్లో జమ్మి చెట్టు వద్దపూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో కుల, మతవిభేదాలు లేకుండా ఉత్సవాలను జరుపుకున్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా పోలీసులు పేట్రోలింగ్ నిర్వహించారు.ఆనంతరం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లోరావణసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు దసరావేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలంలోని మల్లాపేట కొనరావుపేట కనగర్తి నిమ్మపెల్లి గ్రామాలలో దుర్గ భవాని ఉత్సవాలు ఘనంగా నిర్వహించి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని గ్రామల లో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కోలాటాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు తొమ్మిది రోజులపాటు నవదుర్గ అవతారలలో అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా

### యువకుడికి తీవ్ర గాయాలు

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామ శివారులో గురువారంఅర్ధరాత్రి కారు బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ...కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిలక్కం సందీప్ అనే వ్యక్తి వేములవాడ నుంచి వట్టిమ ల్ల గ్రామానికి వెళ్లుతుండగా మార్గమధ్యలో గల బండపల్లిగ్రామ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపు తప్పిరోడ్డు కిందికి దూసుకెళ్లి బోల్తా పడింది.ఈ సంఘటనలోడ్రైవర్ సందీప్ కు తీవ్ర గాయాలైయ్యాయి. ఆటుగావెళ్లుతున్న బండపల్లికి యువకులు 108 అంబులెన్స్ లో సందీప్ నువేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రహదారికి సైడ్ బర్మ్ లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కాగాగాయపడ్డ సందీప్ కోలుకుంటున్నట్లు వట్టిమగ్రామస్తులు తెలిపారు.

## నేటి తరంకోసం గాంధీమార్గం అనుసరణీయం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :

"నేటి తరంకోసం గాంధీ మార్గం అనుసరణీయం" అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో "జాతిపిత మహాత్మా గాంధీ" జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గాంధీ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. "శాంతికాముక దేశం భారత్ దేశం" అని అన్నారు. గాంధీ సిద్ధాంతాలు ఈనాడు ప్రపంచానికి అవసరమని చెప్పారు. హింస ద్వారా ఏది సాధించలేమన్నారు. అహింస మాత్రమే సర్వదా శ్రేయస్కరం" అన్నారు. అదే విధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూడా ఆయన చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్, గణిత శాస్త్ర విభాగ పార్శ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోల శంకర్ పాల్గొనగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సమన్వయకులుగా వ్యవహరించారు.

## ఘనంగా దుర్గామాతల శోభయాత్ర

### ఆకట్టుకున్న మహిళల కోలాటాలు



చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త చందుర్తి మండలం లో శ్రీ దుర్గా భవాని శోభయాత్ర శుక్రవారం వైభవంగా జరిగింది, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత నిమ జ్జన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చందుర్తి మండలం లో బండపల్లి,ఎన్గల్, లింగంపేట, మల్యాల, చందుర్తి, జోగాపూర్, సనుగుల, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో కొలువుదీరిన దుర్గ మాతల నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డీజే చప్పుళ్ళ, మహిళల కోలాటాలతో శోభయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. దుర్గామాతల నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.

## చందుర్తి కాంగ్రెస్ జెడ్పిటిసికి పెరుగుతున్న పోటీ

### టికెట్ కోసం 15 మంది దరఖాస్తు

చందుర్తి-ప్రభాతవార్త:



చందుర్తి కాంగ్రెస్ జడ్పిటిసి స్థానానికి రోజు రోజుకి పోటీ పెరుగుతుంది.చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక మార్కండేయ స్వామి దేవస్థాన ఆవరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి హాజరయ్యారు. జెడ్పిటిసి స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను అధిష్టానానికి అందజేశారు. చందుర్తి జడ్పిటిసి స్థానం జనరల్ కావడంతో తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ తో పాటు 15 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాయకులు ముస్కు ముకుంద రెడ్డి,అంచ రాంరెడ్డి, పిట్టల భూమేష్, పిట్టల జ్యోతి, ముస్కు మల్లారెడ్డి, ఫోన్ చెట్టి వెంకటేష్, గొట్టే ప్రభాకర్,న్యాత నవీన్, గస్కంటి ప్రభాకర్, ఇందూరి మధు, మ్యాకల పర్శరాములు, రామ్ రెడ్డి నరేష్,సంటి ఏసుదాసు, భీమ్ రాజు కనకరాజు తదితరులు జెడ్పిటిసి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థుల జాబితాను అధిష్టానానికి అందజేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తెలిపారు.

## బండపల్లిలో వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరిం చుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను గురువారం ఘనంగా నిర్వహించారు, వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆలయం నుండి గ్రామ పొలిమేరుల జమ్మి చెట్టు వరకు ఊరేగించారు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమగుల్ల శ్రీకాంత్ చార్యుల ఆధ్వర్యంలో పల్లకి సేవను నిర్వహించారు, చందుర్తి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి, మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.




## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులుగా వెంకటేశం

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన ముద్రకోల వెంకటేశం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు బెల్లం దుర్గారావు, కోశాధికారి పసుపులేటి కరుణాకర్‌లు ముద్రకోల వెంకటే శంను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వెంకటేశంకు బీసీ కులాలు. అనగారిన కులాలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్కపు రాజిరెడ్డి తల్లి పుట్కపు గంగవ్వ మృతి చెందగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం రుద్రంగి గ్రామానికి చెందిన ఎర్రం ఆశన్న ఐదు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, కొమర శంకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, గండి నారాయణ, సామ మోహన్ రెడ్డి ,మాడిశెట్టి అభిలాష్, ఆకుల గగన్, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధపూజ

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :

విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి శమీపత్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతిపిత సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో మనమంతా నడవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులలో అగ్రగణ్యుడైన గాంధీజీ సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం ద్వారా భారత స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేశారని తెలిపారు. ఆయన చూపిన ఆలోచనలే కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి కూడా మార్గదర్శకత్వం చేశాయని గుర్తు చేశారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి



ఒక్కరూ తమ జీవితంలో ఆచరిస్తే సమాజం సత్యమాజంగా మారుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే గాంధీ బోధనలు నేటి యువతకు ఎంతో ప్రేరణాత్మకమని, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తన వృత్తి, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యతలలో గాంధీజీ ఆచరణను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, ఏటీవో వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు జెన్ కోకు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

**- ఒడిశా నైనీ నుంచి తరలించేందుకు ఒప్పందం...**

**- సింగరేణి సీఎండీతో తమిళనాడు జెన్ కో ఎండీ చర్చలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ శ్రీ ఎం.గోవిందరావు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడంగుడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతి ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంటుకు ప్రతి ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉద్యమానికి బీటలు

**- వరస లొంగుబాట్లతో సతమతం**

**- బీజాపూర్ ఎస్పీ ఎదుట 103 మావోయిస్టుల లొంగుబాటు**

**చర్ల, అక్టోబర్ 3, (ప్రభాతవార్త):**

దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో సామాంతర పాలన చేసిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ప్రాంతంలో నేడు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గడిచిన ఏడాదిన్న కాలంలో మునుపెన్నడూ చవిచూడని ఎన్ కౌంటర్లు లొంగుబాట్లు ఆపార్టీ కకావికలం చేస్తుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత సమాజాన్ని చూస్తారని ప్రకటించారు. అందుకు అణుగుణంగానే నేటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యులను ఐదుగురు పోగొట్టుకున్న పార్టీకి మరో ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు సుజాత మల్లోజుల వేణుగోపాలరావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దట్టమైన దండకారణ్యంలో వర్షాకాలంలో సైతం విశృత కూబింగ్ చేపడుతున్న భద్రతా బలగాల గాలింపు చర్యలను ఎదుర్కోవడం మావోయిస్టులకు పెను సవాల్



గా మారింది. భద్రాతా బలగాల దాటికి తట్టుకోలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉద్యమాన్ని ముందుకు సాగిస్తున్నారు కొందరు. మరికొందరు పార్టీలో ఉండి ప్రాణాలు పోగొట్టుకోవడం కన్నా లొంగిపోయి ప్రజా జీవనంలో కలవడమే మంచిది అన్న ఆలోచనతో లొంగుబాట్లకు శ్రీకారం చుట్టారు. నెలరోజుల క్రితం బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎదుట 80 మంది మావోయిస్టులు లొంగిపోగా తాజాగా గురువారం 103 మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనం కలిగించింది. లొంగిపోయిన వారిలో ఇరవై మంది మహిళలు ఉన్నారు. మరో 49 మంది పై సుమారు కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ పరిహారం ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల నగదును అందజేసారు. మావోయిస్టు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమి లేదని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలు వినియోగించుకోవాలని జనజీవన స్రవంతిలో కలిసిపోయి ప్రశాంత జీవనం గడపాలని ప్రభుత్వం లోన్ వర్రాట్ (ఇంటికి రండి ) కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోతున్నారని ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.

# పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల ప్రకారం పాఠశాలలోని విద్యార్థులతో స్కూల్ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో కౌన్సిల్ ఏర్పాటు చేయగా... ఈ స్కూల్ కౌన్సిల్ అనేది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులు కలిసి పనిచేసే ఒక ముఖ్యమైన వేదిక అని, ఇది పాఠశాల నిర్వహణ మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు తమ అభిప్రాయాలు, సమస్యలు మరియు సలహాలను నేరుగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు తెలియజేయడానికి కౌన్సిల్ అవకాశం కల్పిస్తుందని ఇది విద్యార్థులు తమ విద్యా అనుభవాన్ని ప్రభావితం చేసే నిర్ణయాలలో భాగస్వామ్యం అయ్యేలా చేస్తుందని తెలిపారు. కౌన్సిల్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ మరియు సమన్వయ నైపుణ్యాలను పెంపొందించుకుంటారని కౌన్సిల్ పాఠశాల యొక్క విజన్, లక్ష్యాలను నిర్ణయించడంలో, వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించడంలో నిధుల సేకరణ కార్యకలాపాలను నిర్వహించడంలో సలహాలు ఇస్తుందని, ఎన్నికలు మరియు సమావేశాల ద్వారా, విద్యార్థులు ప్రజాస్వామ్య ప్రక్రియ గురించి ఆచరణాత్మకంగా నేర్చుకుంటారని, ఈ నాలుగు హౌస్ లకు ఇన్చార్జిగా టీచర్లుగా ఎం. రమేష్ చందు, టి. రాంజీ, యస్. శేషయ్య, కె. సరోజినీ వ్యవహరించారు. పాఠశాలలో ఇప్పటికే ఉన్న వివిధ క్లబ్బులకు సెక్రటరీలను నియమించారు. ఈకో క్లబ్ సెక్రటరీగా జి. మనోజ్, గర్ల్ చైల్డ్ సెక్రెటరీగా జి. నైనిశా, ప్రహరీ క్లబ్ సెక్రటరీగా జి. సౌజన్య, డిజిటల్ లెర్నింగ్ సెక్రటరీగా పి. అరుణ్ జ్యోత్, లైబ్రరీ సెక్రటరీగా జి.చందు, స్పోర్ట్స్ సెక్రటరీగా యం. మహీధర్ ఎన్నిక కావడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులను ఆటల పోటీలలో ముందు చాలానే ఉద్దేశంతో పాఠశాల స్పోర్ట్స్ కెప్టెన్ గా 9వ తరగతి నుండి ఆర్. ప్రణీత్ కుమార్, వైస్ కెప్టెన్ గా డి. పార్థు లను నియమించారు.

# అక్రమంగా కలప తరలిస్తున్న వాహనాలను పట్టివేత...

**- ట్రక్టర్ లారీనిచీజ్ చేసిన అటవీశాఖ అధికారులు..**

**సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**



అడవి నుంచి అక్రమంగా తరలిస్తున్న కలప వాహనాలను అటవీ శాఖ అధికారులు పట్టుకొని సీజ్ చేసిన సంఘటన సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి నుండి నూజివీడుకు ఏపీ 16 టి డబ్ల్యూ4455 నెంబర్ గల లారీ లో 20.4 సీఎంటి చేప యాప్ప ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా రాత్రి పెట్రోలింగ్లో బొగ్గపాడు వద్ద రేంజ్ అధికారి స్నేహలత తన సిబ్బందితో పట్టుకున్నారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేటమండలం గోపాలపురం నుండి బొగ్గపాడుకు , టీఎస్ 36 ఎం80 33 నెంబర్ గల ట్రాక్టర్ ద్వారా 20 టేకు దిమ్మలను తరలిస్తుండగా లారీ, ట్రాక్టర్ ను అటవీఅధికారులు పట్టుకొని డిపోకి తరలించి కేసు నమోదు చేసినట్లు సెక్షన్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. రాత్రి పెట్రో లింగ్ లో రేంజర్ స్నేహలత డిఆర్ఓ విచ్చే శ్వరరావులతోపాటు సెక్షన్ ఆఫీసర్లు భాస్కర్ నాగరాజు బీటుఆఫీసర్లు కృష్ణ ,లక్ష్మి మ్మ, సరిత,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీరామ లీల మహోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి స్థానంకు అనుబంధ ఆలయమైన, దుమ్ముగూడెం మండలం పర్ణశాల దేవాలయంలోదసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా విజయదశమిని పురస్కరించుకొని శ్రీరామ లీలా మహోత్సవం వేడుకగా జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు స్వామి వారు మేళ తాళాల నడుమ వేదమంత్రాలు మంత్రోచ్చారణ మధ్య తిరువీధి సేవగా విశ్రాంతి మండపం వద్దకు చేరుకున్నారు. స్వామివారికి అర్చక వేద పండితులు శమీ పూజ నిర్వహిం చారు. స్థానిక భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని, తదుపరి ఆలయ ప్రాంగణంలో



రామలీల మహోత్సవం అనగా రావణ దహన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్, అర్చక స్వాములు కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, వెంకటాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొని ఉన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షి ంచారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కారించుకొని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షి ంచారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్) కుమారస్వామి, ఎస్‌బీ ఏసీపీ మహేష్, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఎస్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటపాడు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**రఘునాధపాలెం అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర నరేష్, మాజీ సర్పంచ్ బాతుల రమణ సుధాకర్, కొంటె ముక్కుల నాగేశ్వరరావు, కాముని రమేష్, కాముని సామేలు, చల్లా పుల్లయ్య, చంద్రకాంత్, లింగయ్య గ్రామ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ లోకి చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంచార్జ్ ఖమ్మం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ చావా నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కోటపాడు గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కార్యకర్తలకు



కాంగ్రెస్ పార్టీ జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో చావా నారాయణరావు మాట్లాడుతూ... రఘునాథపాలెం మండలంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని చావా నారాయణరావు పిలుపునిచ్చారు.

## అత్యంత వైభవంగా పారువేట స్థలం

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త:**





శ్రీ స్తంభాద్రి లక్షి ్మనరసింహస్వామి దేవస్థానం భక్తబృందం ఆధ్వర్యంలోజమ్మిబండ పారువేట స్థలంలో ప్రత్యేక వేదికపై నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు విజయదశమి పర్వదినాన మహిషాసురుమర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ స్థలంలో శ్రీ స్తంభాద్రి లక్షీ ్మనరసింహస్వామిని దర్శించుకునేందుకు గల ప్రత్యేక వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జమ్మిబండ విద్యుత్ దీపాలు. రంగులతో దేదీప మానంగా వెలుగొందిది. జాతరను తలపించే విధంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఇక్కడి స్వామి, అమ్మవారిని దర్శించుకుని, శమీపూజ చేశారు. ఈ పండుగ నాడు జమ్మిబండ ప్రాంతమంతా భక్తులతో కిట కిటలాడింది. స్తంభాద్రి లక్షీ ్మ నృసింహస్వామి వారిని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. పారువేట చేరుకున్న మంత్రివర్యులకు గౌరవ మర్యాదలతో ఆలయ అర్చకులు, ఈవో మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మర్యాద పూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలను అందుకున్న మంత్రివర్యులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. పారువేట( ఆలయం) అభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రివర్యులు భక్తులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రివర్యుల రాకపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఉప మేయర్ ఫాతిమా జోహార నాయకులు ఉన్నారు.

# భద్రాచలం పోలీస్ స్టేషన్లో వాహన, ఆయుధ పూజలు

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణం లోని ఏఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గురువారం దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయుధ పూజ వాహన పూజలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ... మనకు కేటాయించిన వాహనాలలో అధికారులను తీసుకొని పర్యటిస్తూ ఉంటామని, మనమందరం మనం పర్యటించే వాహనము ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా, మనం క్షేమంగా ఉంటూ ఎదుటివారిని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆదిశక్తి స్వరూపిణి అయిన జగన్మాత మనల్ని కాపాడుతూ ఉంటుందని, దానిని పురస్కరించుకొని దసరా పండుగ రోజు ఆదిశక్తి స్వరూపిణి అయిన దుర్గామాతను పూజించి ఆయుధ పూజ చేయడం సాంప్రదాయమని, ప్రతి ఆయుధం ఎంతో శక్తిని కలిగి ఉంటుందని తెలిపారు. విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని చాలా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు నెల్లూరి వినతి

**ఖమ్మం, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు-వాగులు-కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.

## పెట్రోలియం సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వద్దిరాజు ఎన్నిక

**ఖమ్మం అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెక్రెటరీ సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం ,సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# ఆనందోత్సవాలతో దసరా

- అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తులు, ఆయుధ పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 03 ః





మణుగూరు మండలంలోని ప్రజలు దసరా పండుగను అత్యంత ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. దీంతో అమ్మవార్ల ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యంలో తరలివచ్చి దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయాల వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, సీఐ పాటి నాగబాబు తమ సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ నిర్వహించారు. మండలంలోని మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీ, ఏరియా ఆస్పత్రి, సమితిసింగారం, అశోక్‌నగర్, ముత్యాలమ్మనగర్, మణుగూరు పట్టణంలో శ్రీకాళీమాత, కనకదుర్గ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని భక్తులు శమీ, ఆయుధ పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్, ఆలయ కమిటీల నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా దసరా ఉత్సవం


- పటాకుల మోతలతో హోరెత్తిన భద్రాద్రి స్టేడియం
- ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు
- అత్యంత ఘనంగా దసరా ఉత్సవం
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్




మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 03 ః







మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో దసరా ఉత్సవం సంబరాలు అంబరాన్నంటాయి. పటాకుల మోతలతో భద్రాద్రి స్టేడియం హోరెత్తింది. రామలీల బాణాసంచా కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకోగా రంగు రంగుల పటాకుల మోతలతో వెలుగులు విరజిమ్మాయి. అందర్ని సాంస్కృతిక కార్యక్రమాలు లరించాయి. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఏరియాలోని సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు, అన్నియూనియన్ల ప్రతినిధులు, మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్ వారి సహకారంతో దసరా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని, ఇదే స్పూర్తితో వచ్చే ఏడాది మరింత అద్భుంతగా దసరా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున దసరా ఉత్సవాలకు ప్రజలు తరలి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి, ఏరియా అధికారులు శ్రీనివాసచారి, వీరభద్రరావు, వెంకటరమణారావు, మధన్‌నాయక్, సలగల రమేష్, సింగు శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, నరేష్, ఏరియా యూనియన్ల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణంరాజు వి. వెంకటరత్నం. మేకల ఈశ్వర్, సిల్వేర్ గట్టయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, అబ్దుల్ రావూఫ్, నాసర్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఆసుపత్రిలో " స్పెషల్ క్యాంపైన్ 5.0 " కార్యక్రమం

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:





కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆసుపత్రి నందు కేంద్ర ప్రభుత్వ మరియు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు, సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ . బలరామ్ సూచనల మేరకు అక్టోబర్ 2 వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు జరిగే " స్పెషల్ క్యాంపెయిన్ 5.వీ" కార్యక్రమం లో భాగముగా శుక్రవారం నాడు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ , జీఎం ( ఐ పిఎం) ఎం.శ్రీహరి మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ 5.వీ ను అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 వరకు నెలరోజుల పాటు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం , సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత, స్థల సృష్టి, సుందరీకరణ, ఇవ్యర్థాల తొలగించాలని మరియు ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలి అని, ఈ విధంగా సింగరేణి ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఎసిఎంఓ ఎం. ఉష మాట్లాడుతూ... ఆసుపత్రిలో ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పరిశుభ్రత, సుందరీకరణ, ఇవ్యర్థాల నిర్వహణ వంటి చర్యల వల్ల రోగులకు మెరుగైన ఆరోగ్య వాతావరణం లభిస్తుంది. ఉద్యోగుల భాగస్వామ్యం ఈ ప్రచారం విజయానికి మూలం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం( ఎఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి , ప్రాథినిధ్య సంఘం (ఐఎన్ టి యు సి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు , ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.







# అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

-సమన్వయంతో పనిచేయాలి

- టీడీపీ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్03 ః



స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని టీడీపీ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో జరిగిన పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీలు, పంచాయతీల్లో టీడీపీ పోటీచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో వట్టం నారాయణ దొర, కనకమేడల హరి ప్రసాద్, తుళ్లూరి ప్రకాశ్. జగదీశ్వరరావు, కమలాకర్, తోట వెంకటేశ్వర్లు, గల్లా నాగభూషణం, కాకర్ల సత్యనారాయణ, పాయం లక్ష్మీనారాయణ, ఎలమాటి పూర్ణచందర్‌రావు, మద్దెల భద్రయ్య, కరీమూన్నీసా బేగం, వాసు, రామకృష్ణ, మిడిదోడ్ల వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, శ్రీను, సురేష్,ప్రవీణ్, అంజనేయులు, కమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు తీరని అన్యాయం

-హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్03 ః




స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లలో దళితులకు తీరని అన్యాయం చేసిందని, రాజ్యాంగ కల్పించిన హక్కులను కాలరాస్తుందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో మాలమహానాడు కార్యాలయంలో నిర్వహించిన సమామావేశంలో పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లాలో 233 ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు కేవలం 5 స్థానాలు, ఒకే ఒక జడ్పీటీసీ స్థానం కేటాయించడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు రిజర్వేషన్ల విషయంలో జనాభా లెక్క ప్రకారం ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కేటాయించాలన్నారు. ముఖ్యంగా మణుగూరు మండలంలో 25 వేలమందిపైగా ఎస్సీలు ఉన్నారని రొటేషన్ ప్రకారం ఎస్సీ ఎక్కువగా ఉన్నందున జడ్పీటీసీ స్థాన ఎస్సీలకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్. వేర్పుల సురేష్, బూర్గుల సంజీవరావు, ముల్కా నరేష్, సబ్బతి ఏసురత్నం, వేమూరి రవి, ఉల్లోజి బాబురావు, దాసరి వెంకన్న, వేర్పుల శంకర్, బూర్గుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొన కలెక్టర్ అనుదీప్

మల్లాపూర్,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయ దశమి వేడుకల్లో పాల్గొనడానికి తన స్వగ్రామం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి వచ్చారు. ఈవేడుకల్లో గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి జమ్మి ఆకు అందించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ యువకులనుద్దేశించి మాట్లాడుతూ యువత సెల్ ఫోన్లు, దురలవాట్లకు బానిసలు కావద్దని చదువుపట్ల దృష్టి పెట్టాలని, చదువే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని ఉద్బోధించారు. గురువారం రాత్రి గ్రామంలో జరిగిన దుర్గామాత శోభాయాత్ర లో పాల్గొని పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, కొత్తపల్లి రాజారెడ్డి, రాజేందర్, కట్కం నర్సా రెడ్డి, మైలారం సురేష్, అజయ్, బాలసాని లక్ష్మీ  ్మనారాయణ, సురకంటి హనుమాండ్లు,



బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుజ్జెరి శ్రీనివాస్, బర్ల మల్లేష్, విష్ణువర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన వాకమల్ల వెంకటేష్ 33 సంవత్సరాలు అను అతడు గ్రామ శివారులో ఉన్న చెరువుల పడి మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం ఆంధ్ర నుంచి ఎర్దండి కి వచ్చి గ్రామంలో స్థిరపడినాడు. ఆయన కమ్మర్పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మేస్త్రిగా పనిచేసుకుంటూ ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈనెల 30న మధ్యాహ్న సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చి అతని భార్యని మరల డబ్బులు ఇవ్వాలని అడగగా లేవు అని ఆమె చెప్పినందుకు కోపంతో నేను బషీరాబాద్ కు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. అప్పటినుండి మరల ఇంటికి తిరిగి రాలేదు అతని భార్య మృతుడు బషీర్బాది గ్రామానికి వెళ్లి ఉంటాడని అనుకొంది. కాగా శుక్రవారం ఎర్దండి గ్రామానికి చెందిన బంటు రాములు అనే వ్యక్తి గ్రామ శివారులో ఉన్న చెరువు వద్ద శవం తేలియాడుతున్నందున చూసి సమాచారం ఇవ్వగా అది వాకమల వెంకటేష్ మృతదేహం అతని భార్య వచ్చి మృతదేహాన్ని గుర్తించి ఈత రాకపోవడంతో తగిన మైకంలో చెరువుల పడి మరణించినట్లు ఆమె వివరించారు. మృతునీ మరణం పై ఎలాంటి అనుమానం లేదని వెంకటేష్ భార్య రాజమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ సభ్యులు



రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద గురువారం రుద్రంగి యూత్ కాంగ్రెస్ సభ్యులు మాడిశెట్టి అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూదరి మహిపాల్, ఆకుల గగన్, చేలుకల శ్రీకాంత్, పూ దరి ప్రశాంత్, లింగం మనీ, గట్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో నెలకొల్పిన వృషభ ధ్వజ స్తంభం

వేములవాడ, ప్రభాతవార్త:





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన బీమేశ్వర ఆలయంలో గురువారం వృషభ ధ్వజ స్తంభాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రూ.76కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. గురువారం కోడె మొక్కుల కోసం వృషభ ధ్వజ స్తంబాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నందున భీమన్న ఆలయంలో కోడె మొక్కులకు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు గమనించి, ఆలయంలో మొక్కులను తీర్చుకోవాలని కోరారు.

## ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదు

ఏసీపీ గజ్జి కృష్ణ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మావోయిస్టులు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదని జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు గురువారం మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి గ్రామమైన కిష్టంపేటలో రాజిరెడ్డి తల్లి వీరమ్మ ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏసీబీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఉన్న ఊరును కన్నతల్లి తండ్రులను విడిచి అడవిలో ఉండి సాధించేదేమీ లేదన్నారు రాజిరెడ్డి లొంగిపోయి వృద్ధాప్యంలో ఉన్న తల్లి వీరమ్మ యోగక్షేమాల చూడాలన్నారు లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే రివార్డుతోపాటు ఉపాధి కల్పిస్తామన్నారు అనంతరం వీరమ్మకు దసరా పండుగ సందర్భంగా బట్టలు పండ్లు బియ్యం అందించారు ఆయన వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై వెంకటేశులు ఉన్నారు






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి..

ఇల్లందు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :



హాస్టల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు మాడే పాపారావు, అబ్దుల్ నబి అన్నారు. శుక్రవారం మెయిన్ రోడ్డు వద్ద కార్మికులు చేస్తున్న సమ్మె 22వ రోజుకు చేరింది. శిబిరాన్ని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దసరా పండుగ రోజున ప్రజాప్రతినిధులు తమ కుటుంబాలతో సంతోషంగా ఉంటూ పండుగ జరుపుకుంటున్నారన్నారు. పస్తులతో ఉంటూ డైలీ వేస్ కార్మికులు పడుతున్న అవస్థలు, ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని ఎడల సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. నీటి నుండి ఎవరి హాస్టల్ నందు వారు 10 వేసుకొని సమ్మె కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాయం ముత్తయ్య, నాగేశ్వరరావు, స్వామి, మంగా, లక్ష ్మణ్, లక్ష్మీ  ్మనారాయణ, రామ కల, రాజు, పద్మ, జయ, స్వరూప, నాగులు, ప్రసాద్ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దసరా వేడుకలు..

ఇల్లందు రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:



దసరా నవరాత్రులను పురస్కరించుకొని చివరి రోజు విజయదశమి పర్వదినం నాడు మహిళలు బోనం ఎత్తుకొని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని పూబల్లి గ్రామపంచాయతీలో గల పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామ మహిళలు బోనం ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా, అష్టైశ్వర్యాలతో ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చీమల బక్కయ్యలు, మూతి ముత్యాలు, సాయమ్మ, బాయమ్మ మాట్లాడుతూ బోనాలను ఎత్తుకొని మహిళలు అందరూ ఊరేగింపుగా పెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించుకుని దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా వస్తున్న ఆచార, సంప్రదాయాల ప్రకారం పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసి ఒకే చోట దసరా పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## తూర్పు రాజ గోపురానికి శంకుస్థాపన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం నర్సాపురం లో



గల ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలంలో తూర్పు రాజగోపురానికై శంకుస్థాపన కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. సుమారు కోటి రూపాయల వ్యయంతో ప్రారంభమైన రాతి రాజగోపు రానికి క్షేత్ర వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి పూజలు చేశారు ఈ సందర్భంగా శివ నాగ స్వామి మాట్లాడుతూ.. నవంబర్ 25 న కొండగట్టు నుంచి సైకిల్ యాత్ర, భిక్షాటన ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ దగ్గర డబ్బుంటే బిఆర్ఎస్ వెంట ప్రజలు ఉన్నారు:

### 100శాతం గెలుపు బిఆర్ఎస్ అభ్యర్థులదే: రేగా

### కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన పలువురు

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ దగ్గర డబ్బుంటే బిఆర్ఎస్ పార్టీ వెంట ప్రజలు ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పార్కెలగండిలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మండల అద్యక్షులు దొడ్డా రమేష్ అద్యక్షతన బిఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలంటే కాంగ్రెస్ పార్టీ దడుస్తుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సొమ్మును వేరే రాష్ట్రాలకు పంచుతున్నారని రేగా ఆరోపించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100శాతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థలదే గెలుపు అని అన్నారు. అనంతరం



అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోసం చేయడమే కాంగ్రెస్ నైజం అని అన్నారు. ఏ మొహం పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలకు ఓట్లు అడుగుతారని కాంగ్రెస్‌ను ఆయన ప్రశ్నించారు. 100రోజుల్లో అమలు చేస్తామన్న హామీల సంగతి ఏమైందని ప్రశ్నించారు. ఈక్రమంలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు వివరించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని పట్వారిగూడెం పంచాయతీకి చెందిన బుల్లా నాగరాజు, వాడె వసంత్, కొమరం వెంకటేశ్వరరావు, కుర్సం మారప్ప, కాసిని బాలాజీ,





బండెల నాగరాజు గణేష్‌పాడు నుండి ఎర్రగొర్ల సాయి, దురదపాడుకు చెందిన కుర్సం కవితలు రేగా సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. కాగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరావు, నాయకులు సోయం వీరభద్రం, సున్నం నాగమణి, దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, అంకత ఉమామహేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

### దేవస్థాన అర్చకులకు ఘన సన్మానం

### ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

### నేడు నిమజ్జన కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. విజయదశమి పురష్కరించుకొని అమ్మవారు భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమివ్వగా భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం శమీ పూజ జరిపారు. ఈ క్రమంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులకు దేవస్థాన కమిటి, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా స్థానిక రామాలయం గుడి వద్ద విజయ దశమి సందర్భంగా రావణ దహన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. పలువురు భక్తులు సంతోషంగా తిలకించారు. ఘనంగా మహా అన్నదానం: 50వ శరన్నవరాత్రి వేడుకల నేపథ్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు జరిపి మద్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, దేవస్థాన అద్యక్షులు, దేవస్థాన కమిటి సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేడు అనగా శనివారం మద్యాహ్నం 1గంట నుండి మేళ తాళాలతో అమ్మవారి ఊరేగింపు నిమజ్జనం కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ కోరింది.



# నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### అమ్మవార్లకు పూజలు చేసిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

విజయదశమి పురష్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలోని పలు దేవాలయాలను దర్శించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. దశమి నేపథ్యంలో మండంలోని నాచారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్షి మ్మనర్సింహస్వామి జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. అదే విధంగా వడ్లగూడెంలోని స్వయంభు దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో జారె పాల్గొన్నారు. మహిళలతో కలిసి ఆయన ఆడిపాడారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సాంప్రదాయాలు, ఆచారాలు ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక అని అన్నారు. విజయదశమి పండుగ చెడుపై మంచి గెలిచిన రోజుగా అందరికి స్ఫూర్తిగా నిలస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉండాలి: ఎమ్మెల్యే జారె

### ఎన్నికల్లో సత్తా చాటడమే మన ఏకైక లక్ష్యం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేవంలో జారె మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటడమే మన ఏకైక లక్ష్యం అని పిలపునిచ్చారు. ముందున్న జడ్పీటీసీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించేందుకు విధివిధానాల గురించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలాన్ని గ్రామ స్థాయినుంచి మరింతగా పెంపొందించు కోవాలని కార్యకర్తలందరూ సమష్టిగా పని



చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పలు దేవాలయాల్లో మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

విజయదశమి సందర్భంగా దమ్మపేట మండలంలో పలు దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండల



పరిధిలోని నాచారం , వడ్లగూడెం గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాలను సందర్శించిన తుమ్మల ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాచారం గ్రామంలో ఎన్నో ఏళ్లగా ఈ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జగదాంబ తల్లి అమ్మవారిని, లక్షి మ్మ నరసింహస్వామి దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో ఉన్న పురాతనమైన శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పై కమిటీ సభ్యులతో తుమ్మల మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల వెంట దమ్మపేట మండల సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మురళి, తాళ్లూరి, రాఘవరావు, సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, పువ్వాళ్ళ ఉమా తదితరులు ఉన్నారు.

# గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేసిన బిర్రం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

దసరా పండుగ పురష్కరించుకొని మండలంలోని రెడ్డిగూడెం, సుద్ధగోతులగూడెం గిరిజన గ్రామాల్లో కొండరెడ్లకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు చీరలు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాలపై అపారమైన అభిమానం ఉన్న బిర్రం ప్రతీ ఏడాది సాంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బెట ధర్మారావు, యాట్ల మహేశ్వరెడ్డి, ఉమ్మల కలెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోట మైసమ్మ జాతరలో....పోటెత్తిన భక్తజనం

**జనసంద్రంగా మారిన ఆలయ పరిసరాలు**

కారేపల్లి,అక్టోబర్ 3 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో నెలకొనియున్న కోట మైసమ్మ తల్లి జాతరలో భక్తజనం కిక్కిరిసిపోయింది.వివిధ జిల్లాల నుండి కోట మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో గురు శుక్ర వారాల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాల రద్దీ ఏర్పడింది.ప్రత్యేకించి గురువారం దర్శనం కోసం కోట మైసమ్మ జాతరకి వచ్చిన వాహనదారులకు భారీ ట్రాఫిక్ జామ్ తో అంతరాయం ఏర్పడడంతో!చేసేది ఏమీ లేక గంటలకొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో సీఐ తిరుపతిరెడ్డి,ఎస్సై ఎన్ బైరు గోపీల పర్యవేక్షణలో 150 మందికి పైగా పోలీస్ సిబ్బంది



వాహనాలను పార్కింగ్ ప్లేస్ లోకి పంపించివేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా గస్తీ చేపట్టారు ఈసారి ప్రత్యేకంగా సిఐ చొరవతో4 ప్రత్యేక పార్కింగ్ స్థలాలు నిర్వహించడం ట్రాఫిక్ సమస్యను నియంత్రించ గలిగారు.భక్తులు గురువారం భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకొని, జాతరలోని వివిధ సర్కస్ పాయింట్లలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ సంతోషంగా గడిపారు. ఈ విజయదశమినీ పురస్కరించుకొని నూతన వాహన పూజలు సైతం పెద్ద ఎత్తున జరగటం



ఈ కోట మైసమ్మ జాతర ప్రత్యేకత.ఈ జాతర ఏర్పాట్లను ముందుగానే సిఐఎస్ఐ ల ఆధ్వర్యంలో!సీసీ కెమెరాల నిఘాలో ఉంచడం జరిగిందని,దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ వేణుగోపాలాచార్యులు,ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాబి.రామారావు దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ పరసా లలిత్ సాయి లతోపాటు ప్రత్యేక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పోటీకి సై...

కొణిజర్ల అక్టోబర్ 03 ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు , దొండపాటి రమేష్ లు తెలిపారు. శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని దొండపాటి భవన్లో పాపగంటి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల సమితి అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో కమ్యూనిస్ట్ పార్టీ శ్రేణులు మండలంలో పార్టీ బలంగా ఉన్న గ్రామపంచాయతీల్లో, మండల ప్రాదేశిక నియోజకవర్గాలకు పోటీ పోటీ చేస్తామని అన్నారు. మండల జడ్పిటిసి కి తప్పనిసరిగా పోటీ చేస్తామని, మిగతా అన్ని స్థానాల్లో పోటీకి తమ పార్టీలో కూడా ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారని, సైదాంతిక క్రమశిక్షణ గల పార్టీగా నాయకత్వం నిర్ణయాలకు కట్టుబడి సరైన అభ్యర్థులను రంగంలోకి దింపుతామని తెలిపారు. మిత్రపక్షంగా ఉండే పార్టీలతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవడానికి తాము సిద్ధంగానే ఉన్నామని , పొత్తు లేకపోయినా మరింత క్రియాశీలకంగా ఎన్నికల్లో పాల్గొంటామని పేర్కొన్నారు. గతంలో పొత్తుల విషయంలో అనేక అనుభవాలు ఉన్నాయని, కమ్యూనిస్టులుగా వాటిని ఎలా చిత్తుచేయాలో తమకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. గతంలో కొన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకొని , అనైతిక పొత్తులకు పాల్పడి మిత్రపక్షంగా ఉన్న పార్టీలను నట్టేట ముంచారని అటువంటి వారి రాజకీయ క్రీడలు భవిష్యత్తులో సాగనివ్వమని విమర్శించారు. ప్రస్తుతమున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల సత్తా ఏమిటో అందరికీ తెలుసని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడ ప్రతిపక్షాల్లో ఉన్న పార్టీలను అధికారంలోకి తేవాలంటే అది కమ్యూనిస్టుల వల్లే సాధ్యమని తెలిపారని,ఇట్టి




విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని అధికార పక్ష నాయకులకు చురకంటించారు. స్థానిక ఎన్నికల్లో ఆచితూచి అడుగులు వేస్తూ పేదల పక్షపాతి అయిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించే వారి వైపే నిలబడటమే కాకుండ , వారి మద్దతును కూడా తీసుకొని పేదలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, సహాయ కార్యదర్శులు, స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు , సిపిఐ నాయకులు పివి రావు , వెంపటి పరుశురాములు , కంపసాటి వెంకన్న , పిట్టల రాంబాబు, మోదుగు చిన్న వెంకటి, అచ్చన శ్రీనివాసరావు, యాసా వెంకటేశ్వరరావు,పిడియాల వెంకటి , పెనుగొండ వెంకటి, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి పలు మండపాలలో కొలువై ఉండి నవరాత్రులు పూర్తి చేసుకుని,నవ రాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలను ప్రతి గ్రామము ప్రతి వీధిలో ఆనందోత్సా హాల మధ్య జరుపుకున్నారు.గురువారం కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో జరిగిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు మండ పాల వద్ద ప్రారంభించి ఉత్సాహంగా యు వకులు మహిళలతో కోలాటం డాన్సు లు స్టెప్పులతో అలరించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సృష్టి లో శక్తికి ధైర్యానికి ప్రతిరూపమైన అమ్మ వారి కరుణాకటాక్షాల వల్ల పచ్చని పైరుల తో పంటలు కళకళలాడాలని, ప్రతి ఒక్క రూ సుఖశాంతులతో జీవించాలని కోరు కుంటున్నట్లుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందకరమైన పండుగ ని, విద్యార్థులకు



దాదాపు 15 రోజులు దాకా సెలవులు రావడం వలన బంధు వులు అమ్మమ్మల ఇండ్లకు వెళ్లి సంతో షంగా గడుపుతారని హర్షం వ్యక్తం చేశారు.దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉందని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ,పురాణాల ప్రకారం దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసు డిని సంహరించడం వలన ఆరోజు విజయదశమి కావడం వలన మనం ఉత్సవం జరుపుకుంటున్నామని, అంతే కాకుండా విజయదశమి రోజుననే శ్రీరాము డు రావణాసురుని సంహరించాడని, అదే విజయదశమి రోజున పాండవులు జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాల ను విజయదశమి రోజున పూజ చేయడం వలన అప్పటివరకు రహస్యంగా ఎవరికీ కనిపించకుండా ఉన్న ఆయుధాలు తిరిగి తమ చేతులకు రావడం వలన యుద్ధం చేయటం వలన గెలుపు సాధించారు. పురాణాలలో ఏ కథలో ఎలాంటిది ఉన్నప్పటికీ సారాంశం మాత్రం చెడుపై మంచి తప్పక ఎప్పుడైనా గెలుస్తుంది అని దాని అర్థం అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు యువకులు, ప్రజలు భారీ ఎత్తున శోభా యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య ఎస్.కె రబ్బానీ పాషా,డేరంగుల తిరప య్య రాయల నాగ శంకర్,భూక్య నాగేంద్ర బాబు, బాదావత్ నాగరాజు, బానోతు ముత్తయ్య, బోడ నాగు, గుగులోతు కిషన్, బానోతు సీతారాములు, రాయల వెంకన్న, పాడి బండ్ల ప్రసాద్, బానోత్ వీరనాగులు, బండి ఉపేందర్,బానోతు శ్రీను, మేకల మహేష్, మేకల లక్ష్మీ మ్మనారాయణ, తురక బిక్షం, బండి ఎల్లయ్య, బత్తుల ఉపేందర్, గొడుగు సాయి, బత్తుల ఎల్లయ్య తదిత రులు పాల్గొన్నారు.

# పింజరమడుగులో పంచ పాండవుల శోభయాత్ర

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో ప్రజలు విజయ దశమి వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.చెడుపై మం చి విజయం సాధించి నందుకు ప్రతీకగా వేడుకలను సాంప్రదాయ బద్దంగా జరు పుకున్నారు.ఈ సందర్భంగా దేవుని ప్రత్యే కంగా అలంకరించి పూజలు నిర్వహించా రు.భవాని మాల ధరించిన యువకులు, భక్తులు గ్రామస్తులు వేడుకల్లో విరివిగా పాల్గొన్నారు.పింజరమడుగు గ్రామంలో పంచ పాండవుల శోభయాత్రను గ్రామ పురవీధుల్లో నిర్వహించారు.ఆనందోత్స హంతో నృత్యాలు చేశారు




# వైభవంగా అమ్మవారి ఊరేగింపు

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

:శరన్నవరాత్రి ఉత్సవాల్లో గత 11 రోజులుగా పూజలు అందుకునీ చివరి రోజు అయిన గురువారం రాత్రి అమ్మవారికి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశా రు.కామేపల్లి గురు మందిరం,రామకృష్ణా పురం అభయాంజనేయ స్వామి దేవా లయం,శ్రీరామ్నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దేవీ మండపాల్లో అమ్మవా రు వివిధరూపాల్లో దర్శనమిచ్చారు.భక్తు లు విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు,హోమాలు,భజనలు,కోలాటాలు నిర్వహిం చి గురువారం రాత్రి సమీపంలోని జలాశ యాల్లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం లో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,శ్రీనివాస్,దమ్మాలపాటి శివాజీ, దీవెల నరసింహారావు,ఆరుద్రబ్రహ్మం, గంట సాంబశివరావు,సంపత్ కుమార్,గుగ్గిళ్ళ రవి కుమార్,అమిరిబోయిన తిరపయ్య,భవాని దారులు,భక్తులు విశేషంగా పాల్గొని నిమజ్జనం చేశారు.

# కామేపల్లి లో ఘనంగా గాంధీ జయంతి



కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కామేపల్లి లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివా ళులర్పించారు.బాపూజీ సేవలను కొని యాడారు.గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు నాయక్, ఉపాధ్యక్షులు తంగిళ్ళపల్లి తిరుపతయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయ క్,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రాములు,గుగులోత్ రాందాసు,అజ్మీరా భాస్కర్,మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య,యన్నమాల రంగయ్య,కాలంగి చలమయ్య,భూక్య సుమన్,అజ్మీర కృష్ణ, అజ్మీర పాపయ్య,గండు సాగర్,కేశగాని శీను,అజ్మీర రామచంద్ర,అజ్మీర శివ తది తరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివా ళులర్పించారు

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృ తి తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ శుక్రవారం అన్నారు.వారి మృతి పట్ల తీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశా రు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే దామోదర్ రెడ్డి ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అదే విధంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల మండల కాంగ్రెస్ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,నల్ల మోతు లక్ష్మయ్య,జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్,తోటకూరి శివయ్య,జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మ య్య,గుగులోత్ గోపి, ఊట్కూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ తీవ్ర సంతాపమును వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.దామోదర్ రెడ్డి సేవలు మ రువలేనివని అన్నారు.మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి చాలా బాధాకరమ ని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య,మధ్యాహ్నపు రమేష్,నల్లమోతు వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య పేర్కొన్నా రు.

# అలాయ్.. బలాయ్‌ని విజయవంతం చేయండి

సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 5న సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న అలాయ్.. బలాయ్.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ క్యాతం వెంకట రమణ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడం ప్రధాన ఉద్దేశ్యమని, వైశ్యామ్యాలు మరచి ఆత్మీయ సోదర భావంతో అందరం ఒకటే అనే భావనను ప్రతి హృతిలో పెంపొందించుటకు ఈ అలాయ్... బలాయ్ దోహదపడుతుందని అన్నారు. అలాయ్.. బలాయ్ ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లు మాట్లాడుతూ 50 కుల సంఘాల ప్రతినిధులు దాదాపు 500 మంది ఆదివారం జరిగే అలాయ్.. బలాయ్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లుగా తెలిపారు. అధిక సంఖ్యలో సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరుకావాలని



కోరారు. ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ ౘెర్మన్ కోలేటి దామోదర్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సబ్బు మల్లయ్య, రాంటెంకి శ్రీనివాస్, రెడ్డి భాస్కర్, దుబాసి బొందయ్య, నంది నగేష్, బూర్ల దామోదర్, ఆర్ఎస్ మూర్తి, మాటేటి సతీష్, బొద్దుల వేణు తదితరులున్నారు.

# ఖనిలో ఘనంగా గాంధీజీకి నివాళి

వ్యాళ్ళ హరీష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగ సందర్భంగా గురువారం రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ అహింస మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధనకు కృషి చేశారని, గాంధీ బాటలో శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడిగా కెసిఆర్ నిలిచిపోతాడని అన్నారు. స్వరాష్ట్ర తెలంగాణను పదేళ్లపాటు పాలించి రైతులు ప్రజలు సబండవర్గాలకు కెసిఆర్ తెలంగాణ ఖిబాపుఖిలా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ మాయమాటలతో అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను అరిగోశ పెడుతున్నారని బంగారు తెలంగాణకు మళ్ళీ కెసిఆర్ బాపు రావాలని ప్రజలు



ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రామ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారని హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాహిద్ పాషా, అనుముల కళావతి, పర్స స్వాతి, కడమండ శ్రీహరి, వంశీకృష్ణ , పోయిల రవి, కొండ సురేష్ , అల్లి గణేష్, గొర్రె నర్సింగరావు, శంకరయ్య, కరాటే రాములు, ఉదయ్, శ్రీనివాసరావు, ఎండి మోయిన్, బొట్లపోచం తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీలో గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎన్టీపీసీలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మ గాంధీ స్టేడియం వద్ద జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం ఈడి చందన్ కుమార్ సమంతా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసా, నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం మహాత్మ గాంధీ అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మ గాంధీ ఎంతో కృషి చేశారని స్వతంత్ర పోరాటంలో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల జిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించిన శ్రీరామ్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని గంగానగర్‌కు చెందిన కుడుతాల శ్రీరామ్ గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా అరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అరె కుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ఆదర్శందే సమ్మారావు, మండల అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ద్యాగం చంద్రమోహన్, సంఘ సభ్యులు వీరన్న, రాజేశ్వర్ రావు, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఆశ్రమంలో ఘనంగా దసరా వేడుకలు

నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ప్రముఖులు

గోదావరిఖని,ప్రభాతవార్త:

రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న నిస్సహాయ పిల్లలతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన ని అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు.గురువారం దసరా పండగ సందర్భంగా రామగుండం లోని తబితా ఆశ్రమంలోని పిల్లలందరికీ సౌజన్య దినేష్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పండుగ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు, ఆర్.ఎం.ఓ అప్పారావు లు పాల్గొన్నారని, వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పిల్లలకు పంపిణి చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమం లోని పిల్లలు నిస్సహాయులై , తల్లిదండ్రులు లేని వారు ఈ ఆశ్రమంలో సేదతీరుతూ వారికి పండుగల నేపథ్యం లో కుటుంబ సభ్యుల మధ్యలో ఉండాల్సిన పిల్లలు నిస్సహాయులై, వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి, దేవాలయం లాంటి భద్రత కలిగిన తబితా ఆశ్రమంలో సేదతీరుతున్న పిల్లల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని వారు పేర్కొన్నారు.నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని వారు కొనియాడారు.ఈ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, కార్మికవర్గం, ఉన్నత వర్గాలు, వ్యాపారవర్గాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆశ్రమం లోని పిల్లలకు అండగా నిలవాలని, ఈ పిల్లల అభివృద్ధికై అన్ని రకాల సహాయ సహకారాలు మా వైపు నుంచి కూడా ఉంటాయని వారు పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు, కూల్ డ్రింక్స్ వారి చేతుల మీదుగా పంపిణి చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు మారుపల్లి నవీన్, అన్వర్, పానుగంటి రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ.గౌస్ తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమలలు పాల్గొన్నారు.






# మహా అన్న ప్రసాద కార్యక్రమం



కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర నగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గురువారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హోమములు, భక్తిశ్రద్ధలతో మేళ తాళాలతో పంచలోహ దుర్గామాత విగ్రహము అమ్మవారికి గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహిళలు పోలోజు కళావతి, తూముల వెంకట ధనలక్ష్మి ౣ, చింతాజు పుష్పావతి, పూసాల విజయలక్ష్మి ౣ, కంభంపాటి విజయలక్ష్మి ౣ పోలోజు శ్రీదేవి, సుంకర సరోజిని, రామడుగు సంధ్యారాణి, కాపర్తి ఉషారాణి, సంగోజు యశోద, పోలోజు బ్రమరంభ, పోలోజు సరస్వతి, రామడుగు పుష్పావతి, రామడుగు భవాని, ముచ్చర్ల వెంకటలక్ష్మి ౣ, పథకముడి పద్మ, సత్తెనపల్లి కమలమ్మ, నర్సింగోజు హర్షిత, ముచ్చర్ల రోజా రమణి, వెనిగల్ల అపర్ణ, పూసాల అపర్ణ, వినుకొండ కవిత, విరబోయిన జ్యోతి,వెల్లంకి కుసుమ, పోతుగంటి సంధ్య, రామడుగు నాగమణి మొదలగు వారు పాల్గొన్నారు. వేద పండితులు నర్సింగోజు శివనాథ చార్యులు ఆధ్వర్యంలో



కార్యక్రమంనిర్వహించటం జరిగింది.

# గ్రూప్ 2 ఫలితాల్లో సూరారం గోపీచంద్

## - ప్రతిభ సచివాలయంలో ఏఎస్ఓగా ఉద్యోగ సాధన



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 3:

మండల పరిధిలోని అటవీ ప్రాంత గిరిజన గ్రామం సూరారం గ్రామానికి చెందిన బానోతు గోపీచంద్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్2 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 345 ర్యాంకులు సాధించాడు. ఇంతేగాక తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగాన్ని కూడా సంపాదించాడు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన రైతు, గుండెపుడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గా కూడా పనిచేసిన బానోతు హరిలాల్, పార్వతి దంపతుల కుమారుడు గోపీచంద్ మంచి ఉద్యోగాన్ని సాధించడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు అభినందించడంతోపాటు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక విద్య నుంచి విద్య పట్ల ఆసక్తి, కష్టపడి చదువుతూ

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను గురువారం నేలకొండపల్లి నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల బిఆర్ఎస్ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మహాత్మా గాంధీ చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముజ్జుగూడెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహంకు కూడా ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లిపిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహంకు మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే, మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటం కూడా ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు అంతేకాక, స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ లోని మహాత్మా గాంధీ విగ్రహంకు నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీసు సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని వివిధ గ్రామాలలో పలు రాజకీయ పార్టీ నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులుఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.





## భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలి

**కేవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు**

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని కేవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) 27వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం బోదులబండ, నేలకొండపల్లి గ్రామాలలో ఆసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు పొట్టపింజర స్టాలిన్, రాజేష్, మధు, మల్లేశ్వరరావు, ఆంజనేయులు, యేసు, నారాయణ, నాగులు, సురేష్, పవన్ పాల్గొన్నారు.



## నేలకొండపల్లిలో ఘనంగా దసరా ఉత్సవ వేడుకలు.

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
దసరా పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం నేలకొండపల్లి నందు దసరా పర్వదినోత్సవ ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ దసరా వేడుకల పారువేటకు స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ రాజగోపాలస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి, శ్రీ భీమేశ్వర స్వామి దేవత ఉత్సవ మూర్తులతో పాటు భక్త రామదాసు మందిరంలోని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ఉత్సవమూర్తులను మేళతాళాల వాయిద్యాలతో ఊరేగింపుకుగా పారువేట సాగించేందుకు భక్తులు మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి పూజ ప్రాంతంకు తీసుకు వచ్చి ఘనంగా జమ్మి పూజలు చేశారు. అనంతరం ఆయా దేవత ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ పారువేట జమ్మి పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ కనుమర్లపూడి రమేష్, శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ చైర్మన్ మన్నె రవి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ ఎమ్ చంద్రమోళి, శ్రీభీమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ అయితనబోయిన శ్రీనివాసరావు, ఆయా దేవాలయాల పాలక మండలి సభ్యులు, వివిధ దేవాలయాల అర్చకులు టి.మధుసూధనాచార్యులు, ముడుంబై రామానుజాచార్యులు, తాటిపాముల లక్ష్మీ నర్సింహం, శివయ్య, సౌమిత్రి రమేష్, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.






## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :*
దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం



నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో కనకదుర్గమాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. దుర్గామాత ఉత్సవ కమిటి నిర్వాహకులు రాజపుత్ర సత్యనారాయణ సింగ్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు లింగాలపల్లిలో పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం

**హాజరు కానున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో నేడు అనగా శనివారం ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు జరుగు ఈ రాష్ట్రస్థాయి ఆయిల్ ఫామ్ రైతుల సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు జరుగుతున్న నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా హాజరుకానున్నారు. ఈ రాష్ట్రస్థాయి సమ్మేళనం ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణను ఆయిల్ ఫామ్ తెలంగాణను ఆయిల్ ఫామ్ హబ్‌గా మార్చే తరుణంలో భవిష్యత్తులో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ ను విస్తరించాలనేదే లక్ష్యం. ఇందులో భాగంగా భవిష్యత్తులో పామాయిల్‌కు మినిమం గ్యారంటీ ధర, ఉత్పత్తి, క్రషింగ్, సాగు, రాయితీల వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం, ప్రభుత్వం దృష్టికి వెళ్లిన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్చించడం వంటి విషయాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని కావున ఖమ్మం జిల్లా పామాయిల్ రైతులు హాజరు కావాలని కోరారు.

## స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

**గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడాలి**

**ఎన్నికల సన్నాహక సమావేశంలో రేగా పిలుపు**

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులుసిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆసుపాక గ్రామంలో బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రాష్ట్రం శుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అద్వానంగా తయారైందన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడాలని, మనం చేసిన అభివృద్ధే మనల్ని గెలిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంబుల ప్రసాద్ కుమారుడు సాయి వర్ధన్‌కి ఎంబిబిఎస్ సీటు వచ్చిన నేపధ్యంలో అతన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సున్నం నాగమణి, బిర్రంవెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా శ్రీరామలీలా మహోత్సవం

**- రామాలయంలో ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు**

**- నిజరూప అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**






**భద్రాచలం ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న శరన్నవరాత్రి మ హోత్స వములు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఈ 10రోజులు రామాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ మృతాయారు అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా గురువారం విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారు నిజరూపలక్షి మ్రగా భక్తులను కరుణించారు. శరన్నవరాత్రోత్స వాలు ముగింపు సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. దీనిలో భాగంగా యుద్ధకాండ, పేయాళ్వార్ తిరునక్షత్రం, ఆళ్వార్ తిరుమంజనం, సంక్షేమరామాయణ పూర్ణాహుతి, శ్రీసీతారామచంద్రస్వామి వారికి మహాపట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు శ్రీస్వామి వారు ప్రధాన ఆలయం నుంచి మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ దసరా మండపానికి వేంచేసారు. శ్రీస్వామివారిని దసరా మండపం నందు వేంచేపుగావించి విజయోత్స వం, శమీపూజ, ఆయుధపూజ, శ్రీరామలీలమహోత్స వములు క కన్నులపండువగా నిర్వహించారు. మారుతీ పారామెడికల్ కళాశాల చైర్మన్ డా.ఎస్.ఎల్.కాంతారావు దంపతులతో పాటు పలువురు స్వామి వారి సేవల్లో పాల్గొని తరించారు. రామలీలమహోత్స వం అనంతరం శ్రీస్వామి వారికి ఆళ్వార్ చుట్టు సేవ, విశేషభోగ నివేదన నిర్వహించారు. దసరా మండవ ప్రాంగణంలో జరిగిన పై కార్యక్రమాలు తిలకించడానికి పెద్దఎత్తున భక్తజనం పాల్గొని తరించారు. కార్య నిర్వహణ అధికారి కే.దామోదర్ రావు చేతుల మీదుగా జరిగిన రావణ వదా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నిమజ్జనం ఏర్పాట్లు అధికారులు విఫలం

**- కేవలం పోలీసులపైనే పడ్డ భారం**

**- కంటికి కానరాని ఇతర శాఖ అధికారులు**

**- కనీసం క్రేన్ కూడా కేటాయించలేని వైనం**

**- గోదావరి నది వద్ద బారులు తీరిన అమ్మవారు విగ్రహాలు**

**- ఆగ్రహం వ్యక్తం చేసిన అమ్మవారి మండప కమిటీలు**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



దసరా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్స వాలను పురస్కరించుకొని వివిధ భక్త మండలి కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా శరన్నవరాత్రి ఉత్స వాలను జరుపుకున్నారు. ఈ తరుణంలో చివరి



ఘట్టమైన అమ్మవారి నిమజ్జన కార్యక్రమం కొరకు భద్రాచలం గోదావరి నది వద్దకు వందలాది అమ్మవారి విగ్రహాలు వచ్చాయి. కాగా నిమజ్జనం ఏర్పాట్లలో అధికారుల విఫలమవ్వడం, పోలీస్ శాఖ అధికారులు తప్పించి ఏ ఇతర శాఖ అధికారులు కంటికి కనిపించకపోవడం విస్మయానికి గురి చేసింది. పోలీస్ శాఖ సిబ్బంది విగ్రహాలను పడవల్లోకి ఎక్కించడానికి గజ ఈతగాలతో సహాయపడ్డారు. గురువారం రాత్రి మొత్తం నిద్రాహారాలు మాని భక్తుల సేవలో తరించారు. చిన్న విగ్రహాలను పడవల ద్వారా తీసుకుని వెళ్లి నిమజ్జనం చేయగా భారీ విగ్రహాలను గోదారి నది ఒడ్డున ఉంచారు. వారి విగ్రహాలను ఎత్తి లాంచ్ పై పెట్టేందుకు ఒక క్రెన్ ను కూడా కేటాయించకపోవడం మరింత విడ్డూరం. దీంతో మండపాల కమిటీ సభ్యులే అమ్మవారి విగ్రహాలను ఎత్తి పడవ వద్దకు తీసుకువచ్చేందుకు కష్టపడ్డారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండగా మహిళా భక్తులు సైతం బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలించారు. భక్తులెవరు నది లోపలికి వెళ్లకుండా సీఐ నాగరాజు అనునిత్యం గస్తీకాశారు. పోలీస్ శాఖ సేవలతో అమ్మవారి మండల కమిటీ సభ్యులు సంతృప్తి చెందినా, అధికారుల ఏర్పాట్లు విఫలంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద విగ్రహాలు గోదావరి నది వద్దనే పక్కన పెట్టుచుండగా శుక్రవారం ఉదయానికి నిమజ్జనం కావాల్సి న విగ్రహాలు భారీగా బారులు తీరాయి. ఈ ఘటన చూపరులను కొంత ఆవేదన గురిచేసింది.

# "ఇందిరమ్మ".. పేరుతో ఇసుక దందా..

**- మండలంలో జోరు అందుకున్న అక్రమ ఇసుక రవాణా**

**- పట్టించుకోని రెవెన్యూ, పంచాయతీ అధికారులు**

**- ఒక్కో ట్రాక్టర్కు రూ.500 వసూలు చేస్తున్న కార్యదర్శులు?**

**లక్ష్మీ మ్రదేవిపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**



మండలంలో ఇసుక దందా కొత్త పుంతలు తొక్కుతోంది రోజుకో రకంగా ఇసుకసరులు అక్రమంగా ఇసుకను యదేచ్ఛగా రవాణా చేస్తున్నారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం అనుమతులు ఇచ్చారు అయితే ఈ అనుమతులను తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకుంటూ అక్రమార్కులు ఒక రసీదుపై పది నుండి 15 ట్రాక్టర్ల వరకు ఇసుకను నడిపించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా తెలిసినా కానీ సంబంధిత పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రజలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- మండలంలో జోరు అందుకున్న అక్రమ ఇసుక రవాణా**

లక్ష్మీ మ్రదేవి పల్లి మండలంలో ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది మండలంలోని హేమచంద్రపురం, సాటివారిగూడెం ,బంగారు చ లక, రేగళ్ల చాతకొండ, తదితర ప్రాంతాల్లో రాత్రి పగలు అనే తేడాలు లేకుండా సమీప వాగుల నుండి ఇష్టారాజ్యంగా ఇసుకను తోడుకుంటున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక రవాణా చేయాలని అధికారుల నుండి కూపన్ తీసుకొని ఒక కూపన్ పై పది నుండి 15 ట్రాక్టర్ల వరకు ఇసుకను తోలుతూ ఇసుక దందాను యదేచ్ఛగా నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా కానీ ఎవరు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు.

**- ఒక్కో ట్రాక్టర్ నుండి 500 వసూలు?**

మండలంలోని కొన్ని పంచాయితీల్లో పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో యదేచ్ఛగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు పరోక్షంగా ప్రోత్స హిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు పంచాయతీ కార్యదర్శులు కొన్ని ఏరియాల్లో ఒక్కొక్క ట్రాక్టర్కు 500 చొప్పున వసూలు చేస్తున్నారంటూ పలువురు ట్రాక్టర్ల యజమానులు బాహాటంగానే చెప్తున్నారు రెవెన్యూ అధికారులు సైతం డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అందుకే పలు ప్రాంతాల్లో రాత్రి పగలు తేడా లేకుండా అధికారుల కళ్ళముందే ఇసుక రవాణా జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

**- అధికారులు చర్యలు తీసుకోవాలి**

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరుగుతున్న ఇసుక దందాను అరికట్టాలని నిరుపేదల నుండి ఎక్కువ మొత్తంలో ఇసుక రవాణాకు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు పరోక్షంగా ప్రత్యక్షంగా ఇసుక రవాణాకు సహకరిస్తున్న పంచాయతీ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు తక్కువ ధరలకే ఇసుక రవాణా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రతి ఒక్కరికి ఆదర్శం "మధుమోహన్ రెడ్డి"

**- అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభంలో మంత్రి**

**సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

జన్మనిచ్చిన పురిటి గడ్డరుణం తీర్చుకోవటానికి సంపాదించిన దాంట్లో కొంతమేర ప్రజల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకి కోట్లాది రూపాయలుఖర్చు చేస్తు తాత, తల్లిదండ్రులు, పేరు నిలబెడుతున్నమాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో కోట్లాది రూపాయలు తో నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహం, అమ్మవారి దేవాలయం ఆర్చ్, బొడ్రాయి, చర్చి ,సీసీ కెమెరాలు, కళ్యాణ్ మండపం లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో గురువారం మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గంగారం గ్రామానికి పూర్వం ఒక ప్రత్యేకత ఉందని ఈ గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చడానికి లక్ష్మి మ్ర పుత్రుడిలా మధుమోహన్ రెడ్డి ఇక్కడ జన్మించటం, దసరా పర్వదినం వాడు ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తాను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మధుబాబును కొనియాడారు. సంపాదించుకునేవారు ఎంతోమంది ఉంటారు కానీ అందులో ప్రజల కోసం ఖర్చు చేసే వాళ్ళు చాలా అరుదని, అలాంటి వాళ్లలో మధుమోహన్ రెడ్డి ప్రజల ముందుకు వచ్చి తన సంపాదనలో ప్రజల అవసరాల కోసం ఖర్చుపెట్టి జన్మనిచ్చిన పురిటి గడ్డ రుణం తీర్చుకుందాం అని ఆయన చేసే కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అమ్మవారు మధు బాబు కిఆయురారోగ్యాలతో శక్తిని ఇవ్వాలనిమంత్రి తుమ్మల ఈ సందర్భంగా అన్నారు. పూజ్యులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు దయ వల్ల తాను ఈ స్థాయిలో ఉన్నానని, తాను ఎక్కడున్నా సత్తుపల్లి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఈ ప్రాంతం వారు ఎక్కడకి వెళ్ళినా తల ఎత్తుకొని తిరిగేలాగా ఉండాలని మంత్రిఅన్నారు. నా చిరకాల స్వప్నం గోదావరి జలాలు బేతి పెళ్లి చెరువులోకి తీసుకురావటమే నా ధ్యేయం అని వచ్చే దసరా నాటికి గోదావరి జలాలు తీసుకొస్తానని ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. సింగరేణి కృషి వాళ్ళ సత్తుపల్లికి రైల్వే లైన్ వచ్చిందని ఈక్కడ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు కు, విజయవాడలోనే కొండపల్లి వరకు రైల్వే లైను పొడిగించే విధంగా కేంద్రంతో మాట్లాడి కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ గ్రామంలో దాసరి మధుమోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి



కార్యక్రమాలు చేస్తున్నారని, వారికి ఎప్పుడు ప్రభుత్వం తరఫున మా తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. గ్రామ అభివృద్ధి దాతలుగా ఉన్న మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి లను మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, కోలగట్లబచెన్నారావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, కోటమర్తి రమేష్, బి మారేష్, జవహర్లాల్ ,వెంకట్రావు, గ్రామస్తులు పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# మాజీ మంత్రి ం దామోదర్ రెడ్డి మృతితో కామేపల్లి మండలంలో విషాదం

**దామన్న మరణం ను జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ శ్రేణులు**
**దుఃఖ సాగరంలో స్వగ్రామం పాత లింగాల వాసులు**
**దామన్న ఇక సెలవంటూ కన్నీళ్లు**
**నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలు**
**భారీగా తరలి వెళుతున్న హస్తం శ్రేణులు, అభిమానులు**

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :
కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన మాజీ మంత్రి, ప్రజా హృదయ నేత



రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి (73) మృతితో కామేపల్లి మండలంలో విషాదం నెలకొంది. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ



మృతి చెందడంతో స్వగ్రామమైన పాత లింగాల లో గ్రామస్తులు దుఃఖ సాగరంలో మునిగి పోయారు. దామన్న మృతిని మండల కాంగ్రెస్, అభిమానులు, మండల వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. అభిమాన నేత దామన్న ఇక లేరంటూ కంటతడి పెడుతున్నారు. దామోదర్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసి ప్రజల్లో మంచి గుర్తింపును పొందా రు. ఆయన రాజకీయ నేపథ్యం ఇలా ఉంది.ఏపీ అసెంబ్లీకి 1985,89లో జరిగిన ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందారు. 1994లో టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2004 లో మళ్లీ తుంగతుర్తి నుంచి,2009లో సూర్యా పేట నుంచి గెలుపొందించారు. శనివారం ఉదయం 11 గంటలకు తుంగతుర్తి లో దామోదర్ రెడ్డి అంత్యక్రియలను నిర్వ హించనున్నారు.అంత్యక్రియల్లో పాల్గొనే దుకు కామేపల్లి మండలం నుండే కాక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. కాగా దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,



రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దామోదర్ రెడ్డి మృతి సమాజానికి తీరని లోటు అని శుక్రవారం పేర్కొన్నారు.

## సంప్రదాయానికి ప్రతికగా జమ్మి పూజ:

హాలియా,ప్రభాతవార్త, అక్టోబర్ 3:



సంప్రదాయానికి ప్రతి కగా జమ్మి పూజ నిర్వహించడం ఆనవాయితీ అని నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలో దసరా ఉత్సవాలలో భాగంగా మొదటగా రామాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుంచి పుర ప్రముఖులతో కలిసి నడుచుకుంటూ ఆదిత్య హాస్పిటల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో నిర్వహించిన జమ్మి పూజలో పాల్గొని అక్కడ రావణాసురుని విల్లుతో సంహార కార్యక్రమం నిర్వహించి పుర ప్రముఖులకు, కార్యకర్తలకు జమ్మి ఆకుతో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి, చింతల చెంద్రారెడ్డి, చిట్టిపోలు యాదగిరి, గౌని రాజా రమేష్ యాదవ్, కుకడాల చంద్రమౌళి, వెంపటి శ్రీనివాస్, వడ్డే సతీష్ రెడ్డి, పోదిల కృష్ణ, పాంపాటి శ్రీనివాస్, చీదెల్ల లింగయ్య, వెంకన్న, నకిరేకంటి సైదులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు నిర్వహించే సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:



స్థానిక సంస్థ ల ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్య ల పై పోరాటాలు నిర్వహించే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం హాలియా లోని పార్టీ కార్యాలయం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ప్రజా సమస్య లను వెలికి తీయడం లో, అధికారం లో ఎవరు ఉన్నా, పరిష్కరానికి కృషి చేసేది కమ్యూనిస్ట్ నాయకులేనని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కనపడే పార్టీ లు, నాయకులు ఆ తరువాత ప్రజా సమస్య లను పట్టించుకోరు అని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా అధికారం ఉన్నా లేకున్నా ప్రజల తోనే ఉండే నాయకులను, ప్రజా సమస్య ల పట్ల అవగాహనా ఉన్న నిజాయితీ పరులను ఎన్నుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శులు దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బ రాంచంద్రయ్య, జటావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి ఘన నివాళులర్పించిన మహేందర్ రెడ్డి...



ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 3
శ్రీరామ్ సాగర్ జల ప్రదాత సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మనందరి ప్రియతమ నాయకుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి73 పార్థివ దేహానికి కేతేపల్లి మండల కేంద్రంలో ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన అలుగుబెల్లి మహేందర్ రెడ్డి టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ , రాష్ట్ర పురగిరి క్షత్రియ అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్ రావు , డిసిసి ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నరసయ్య యాదవ్, డిసిసి కార్యదర్శి కోటా పుల్లయ్య, కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ,మాజీ ఎంపీపీ శేఖర్. మాజీ సర్పంచ్ జటంగి ముత్తమ్మ,మట్టి సునీత సాల్మన్ ,ముదిరెడ్డి కరుణాకర్ రెడ్డి, బీరం జాన్ రెడ్డి ,మార్కెట్ డైరెక్టర్ భయ్యా ముత్తయ్య, కప్పల సైదులు, మాందాస్ పరుశయ్య,ఎస్ కె లతీఫ్, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి .చల్లా జీవన్ రెడ్డి, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## మహాత్మా జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

హాలియా ప్రభాతవార్త అక్టోబర్ 3
మహాత్మా గాంధీ 156 వ జయంతి న్ని అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించేందుకు , సత్యాగ్రహం, అహింసా మార్గంలో దేశ ప్రజలను ఐక్యం చేసి శాంతి యుతంగా పోరాటం నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనికుడు, త్యాగశీలి, మహాత్మా గాంధీ అని ,ఆయన ఆశయాలు నేటి యువతరానికి స్ఫూర్తి దాయకం అని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు లు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి నరసింహారావు, కొత్తంశెట్టి నారాయణ రావు, కందుల కాంతారావు, తెలగంశెట్టి అప్పారావు, కంచనపల్లి రవీంద్ర, వేమాల హేమంత్, కందుల రేవంత్, వెంకటరాములు, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలలో అపశృతి

కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త



కల్లూరు మండలం కప్పల బంధం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం కార్యక్రమానికి పేర్చిన బతుకమ్మలు ట్రాక్టర్ రివర్స్ తీస్తుండగా సిమెంట్ శిలాఫలకం దిమ్మకు తగిలి దాని పక్కన నిలుచున్న వేముల శ్రీనివాసరావు( 49) ప్రభుత్వ ఉపాధ్యాయుడు మీద కూలి పడటంతో మృతి చెందాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. అతని మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాలు నివాళులర్పించి కుటుంబానికి సంతాపాన్ని,సానుభూతిని తెలిపారు. పండగ పూట మృతి చెందడంతో గ్రామంలో ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల మండల పరిధిలోని ఉపాధ్యాయ సంఘాలు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతూ కుటుంబానికి ఓదార్పునిచ్చారు.

## కామేపల్లిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు
## కన్నుల పండుగగా రూట్ మార్చ్



కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :
కామేపల్లి లో శుక్రవారం రాత్రి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ(ఆర్ఎస్ఎస్) శతా బ్ది ఉత్స వాలు అత్యంత వైభవంగా జరిగా యి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వయం సేవకులు,కార్యక ర్తలు ఘనవేషధారణలో గ్రామంలో పురవీ ధుల్లో పదసంచలనం చేశారు.వీధుల్లో వారికి మహిళలు,విద్యార్థులు పెద్ద ఎత్తున పూలు జల్లుతో స్వాగతం పలికారు.అ నంతరం సాయిబాబా మందిరం ఆవర ణలో జరిగిన సమావేశంలో జిల్లా సంఘ చాలక్ లక్కినేని ప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని అన్నారు.ప్రతి వ్యక్తి సామాజిక



సేవ పరివ ర్తన కలిగి ఉండాలని,స్వదేశీ ఉత్పత్తులని ప్రోత్సహిస్తూ వినియోగించాలని,పర్యావ రణ పరిరక్షణ కుటుంబ పరిరక్షణ సామా జిక పరివర్తన తో పాటు దేశ సాంస్కృతిక అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించ డం వంటి అనేక అంశాలను వివరించా రు.శతాబ్ది ఉత్సవాలతో స్వయం సేవకులు దేశాభివృద్ధికి సామాజిక శ్రేయస్సుకు పున రంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విభాగ సహకార్య వాహా సూరి శివరామకృష్ణ ముఖ్య అతిథి ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా మోహన్ నాయక్ స్థానిక స్వయంసేవకులు పోలూరి రామచంద్రయ్య,కొమ్మినేని భద్రయ్య, అమీరినేని దయానంద్,కాపర్తి వెంకటాచారి,డాక్టర్ పూజల శివకృష్ణ, నాగు బండి హనుమంతరావు,భాగం రామారావు, జరపల రామారావు,భూక్య శ్రీను నాయక్,వివిధ ప్రాంత స్వయం సేవ కులు పాల్గొన్నారు.

